


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 189 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 17 నవంబర్ 2025 | వెల : 4/-





# స్థానికంపై ఫోకస్?!

- నేడు కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశం
- స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్న ప్రభుత్వం
- 2024 జులై నాటికే ముగిసిన సర్పంచ్‌లు, ఎంపీటీసీల పదవీకాలం
- 24న హైకోర్టుకు కోటాపై నివేదించనున్న ప్రభుత్వం
- డిసెంబర్‌లో స్థానిక ఎన్నికల 'షెడ్యూల్' విడుదల
- ప్రత్యేకాధికారులతో సాగుతున్న పాలన
- నేడు జరిగే కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం

పార్టీ పరమైన రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు

ప్రభుత్వ పరంగా బీసీలకు 42% పక్కకే!

కాంగ్రెస్ అధిష్ఠానం ముందు రేవంత్ ప్రతిపాదన

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలుపొందిన ఉత్సాహంతో వచ్చే నెల చివరి లోపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని యోచిస్తోంది. ఇందువల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు యథావిధిగా వస్తే గ్రామీణ పాలనా వ్యవస్థ చక్కబడుతుందని, పదవులు పరంగా కూడా భారీగా రాజకీయ ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తోంది.


3






## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం

- సీఎం నితీశ్ రాజీనామా ఆరోజే..!
- నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది.
- ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం.
- ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు




## ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?

- బీహార్ ఎన్నికల్లో రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు వినియోగించారు..
- ప్రశాంత్ కిషోర్ పార్టీ ఆరోపణ
- ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించారు
- అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసింది



## ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ

- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో కొత్త కోణం
- ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట.
- దిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడి
- ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయీ తదితర నిందితులు ఇప్పటికే అరెస్టు

## ప్రభుత్వ ఆసుపత్రులకు అందని ఆరోగ్యశ్రీ నిధులు

- గ్లౌజులు, మందులు కొనలేని దుస్థితి!
- ఆరోగ్యశ్రీ నిధులు రాకపోవడంతో తరచూ సమ్మెకు దిగుతున్న ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు
- నిధులు రాక ప్రభుత్వ ఆసుపత్రులలో పలు సేవలకు విఘాతం
- గ్లౌజులు, మందులు కొనలేని దుస్థితి




హైదరాబాద్

అనారోగ్యం కారణంగా నిరుపేద ప్రజలు ఆసుపత్రుల పాలైతే అప్పులపాలు కావాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తోంది. కాగా పేదలకు నాణ్యమైన అరోగ్యసేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ పథకం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ పథకం నిధులు విడుదల కాకపోవడంతో పలు సేవలకు విఘాతం ఏర్పడుతోంది. ఈ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిలు రావాల్సి ఉండటంతో తరచూ వారు సేవలు నిలిపివేస్తున్నారు. ఆ ఆసుపత్రుల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి - మిగతా3లో

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి

- ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిండి
- భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్
- మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారు




# వెజిట్రబుల్స్

## కొనేదెలా.. తినేదెలా..

- మొంథా తుఫాన్ ప్రభావంతో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి
- కూరగాయల కోసం మార్కెట్ కి వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది
- వంద రూపాయలకే కాదు కొన్ని కూరగాయలు కేజీ 120, 150 రూపాయలు కూడా దాటుతున్నాయి

హైదరాబాద్

ఉమ్మడి కరీంనగర్‌లో కూరగాయల ధరలు దడ పుట్టిస్తున్నాయ్! కొందామని మార్కెట్‌కి వెళ్తే కొండెక్కి కూర్చుంటున్నాయి. మొన్నటిదాకా ఐదు వందల రూపాయలకే నిండిపోయే బ్యాగ్ ఇప్పుడు వెయ్యి రూపాయలు పెట్టినా వెలవెలబోతోంది. నెలరోజుల ముందువరకు నిగనిగలాడుతూ ఇంటికొచ్చిన వెజిటబుల్స్ ఇప్పుడు ట్రబుల్స్ క్రియేట్ చేయడంతో సామాన్యుడు చిన్నబోతున్నాడు. కొనేదెలా తినేదెలా అంటూ వర్రీ అవుతున్నాడు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో కూరగాయల దిగుబడి ఎక్కువగా ఉండి - మిగతా3లో



# ఆత్మాహుతి బాంబర్ కోసం ఏడాదిగా అన్వేషణ

లఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో మరో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తోందట. దిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు, ఆ సమయంలో కారు నడిపిన డా.ఉమర్ నబీ దీని కోసం ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు ఓ అధికారి వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల విచారణలో.. ఉమర్ ఓ కరడుగట్టిన ఉగ్రవాది అని, తమ కార్యకలాపాల కోసం ఓ ఆత్మాహుతి బాంబర్ అవసరమని అతడు పట్టుబట్టినట్లు తెలిసింది. ఉగ్ర నెట్‌వర్క్ కేసులో డా.ఆదిల్, డా.ముజమ్మిల్ గనాయి తదితర నిందితులు ఇప్పటికే అరెస్టయ్యారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు.. దక్షిణ కశ్మీర్‌లోని ఖాజీగుండ్‌లో పొలిటికల్ సైన్స్ చదివిన జాసిర్ ఎలియాస్ ‘డానిష్’ను అదుపులోకి తీసుకున్నారు. తాను గత ఏడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. “నన్ను ‘జైషే మహమ్మద్’ ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు” అని జాసిర్ తెలిపాడు. అయితే.. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం, ఇతర కారణాలతో అతడు వెనక్కి తగ్గడంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. నిందితుల విచారణ ప్రకారం.. 2021లో డా.ముజమ్మిల్ గనాయితో కలిసి తుర్కియే వెళ్లొచ్చిన తర్వాత ఉమర్‌లో మార్పు మొదలైంది. ఆ



దేశంలో వారు జైషే మహమ్మద్ ప్రతినిధులను కలిసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పర్యటన తర్వాత ఉమర్, గనాయి కలిసి బహిరంగ మార్కెట్ నుంచి పెద్దఎత్తున రసాయనాలను సేకరించడం ప్రారంభించారు. వీటిలో 360 కిలోల అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం అల్ ఫలా విశ్వవిద్యాలయ ప్రాంగణం సమీపంలో నిల్వ చేశారు. డిసెంబర్ 6న (బాబ్రీ మసీదు కూల్చివేత రోజు) భారీ పేలుళ్లకు ఉమర్ నబీ ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అంతలోనే ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కుట్ర బయటపడింది. ఇది కాస్త ఉమర్‌లో భయాందోళనకు దారితీయడం.. చివరకు ఎర్రకోట సమీపంలో ముందుగానే పేలుడు చోటుచేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 10న చోటుచేసుకున్న ఈ పేలుడు ఘటనలో 13 మంది మరణించారు.

# ప్రపంచ బ్యాంకు నిధులు ఎక్కడ?

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులను సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం వినియోగించిందని ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద 1.25 కోట్ల మహిళలకు రూ.10,000 చొప్పున నగదు బదిలీ చేయడానికి ఈ నిధులు దారి మళ్లించినట్లు విమర్శించింది. తద్వారా ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికలను ప్రభావితం చేసినట్లు ఆరోపించింది. కాగా, జన్ సూరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ సింగ్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు కేటాయించిన నిధుల్లో రూ.14,000 కోట్లను బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వం వాడేసిందని ఆరోపించారు. ‘ఈ ఎన్నికల ఫలితం సమర్థవంతంగా కొనుగోలు ద్వారా లభించింది. జూన్ 21 నుంచి పోలింగ్ రోజు వరకు గెలుపు కోసం సుమారు రూ. 40,000 కోట్లు ఖర్చు చేశారు. ప్రజాధనంతో ప్రజల ఓట్లను కొనుగోలు చేశారు. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన నిధులను మహిళలకు నగదు బదిలీల కోసం ఉపయోగించినట్లు నాకు తెలిసింది’ అని ఆయన అన్నారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో డబ్బును తిరిగి పొందే సామర్థ్యం బీహార్ ఆర్థిక వ్యవస్థకు లేదని ఉదయ్ సింగ్ ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేయడానికి ఇప్పుడు చాలా తక్కువ నిధులు మిగిలి ఉన్నాయని విమర్శించారు. మరోవైపు జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి పవన్ వర్మ కూడా ఈ ఆరోపణను




పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఖజానా ఇప్పుడు ఖాళీ అయ్యిందని తెలిపారు. ‘మా దగ్గర సమాచారం ఉంది. అది తప్పు కావచ్చు. అంతేకాకుండా రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చిన రూ.10,000 మొత్తాన్ని వేరే ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన రూ. 21,000 కోట్ల నుంచి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి గంట ముందు రూ.14,000 కోట్లు అందులో నుంచి తీశారు. రాష్ట్రంలోని 1.25 కోట్ల మహిళలకు పంపిణీ చేశారు’ అని ఆరోపించారు. కాగా, ప్రజా ధనాన్ని స్పష్టంగా దుర్వినియోగం చేయడం, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీసే అనైతిక ప్రయత్నం ఈ చర్య అని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.

# తెరుచుకున్న శబరిమల.. భక్తులకు సూచనలివే!

**పథనంతిట్ట:** శబరిమలలో కొలువైన హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి సన్నిధానం ఈరోజు (నవంబరు 16) సాయంత్రం 5 గంటలకు తెరుచుకుంది. మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి శనివారం ఉదయం పంపా బేస్ వద్ద ఇరుముడి కట్టుకుని, ఆదివారం సాయంత్రానికి సన్నిధానం చేరుకున్నారు. పద్దెనిమిది మెట్లను అధిరోహించిన తర్వాత ఆయన శబరిమల సన్నిధానం ద్వారాలకు హారతి ఇచ్చి, ఆలయం తలుపులును తెరిచారు. ఆ వెంటనే.. ‘స్వామియే.. శరణం అయ్యప్పా’ అనే భక్తుల శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది.

మండల పూజ సీజన్‌లో శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు మౌలిక సదుపాయాలను కల్పించింది. అదేవిధంగా కేరళ వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వైద్య కళాశాల ప్రొఫెసర్లు మొదలు.. పీజీ విద్యార్థులను రంగంలోకి దింపి.. శబరిమల మార్గంలో ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. పంపాబేస్‌లో 24 గంటలూ పనిచేసేలా వైద్య కేంద్రం పనిచేస్తుందని అధికారులు తెలిపారు. వైద్య శిబిరాలు ఎక్కడెక్కడున్నాయి? భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? అనే అంశాలపై దీర్ఘకాలిక వ్యాధులు, కొమార్బిరిటీస్‌తో బాధపడే భక్తులు అత్యవసర స్థితిలో ఎవరిని సంప్రదించాలి? అనే అంశాలపై మళయాలంతోపాటు.. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో పైన పేర్కొన్న భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### ట్రెకింగ్ మార్గంలో..

పంపాబేస్ నుంచి శబరిమల సన్నిధానం వరకు పలు చోట్ల అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు



పేర్కొన్నారు. ముఖ్యంగా సముద్రమట్టానికి ఎత్తులో వెళున్నప్పుడు శ్వాస ఇబ్బందులు ఎదురయ్యే భక్తుల కోసం ఆక్సిజన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో కొన్ని వైద్య కళాశాలలు బేస్ ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కార్డియాలజీ ట్రీట్ మెంట్, క్యాథ్ ల్యాబ్ ట్రీట్ మెంట్ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. పంపాబేస్ వద్ద అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. పంపాకు సమీపంలో ఉన్న అన్ని ఆస్పత్రులలో డీఫిబ్రిలేటర్లు, వెంటిలేటర్లు, కార్డియాక్ మానిటర్లు ఉంటాయని తెలిపారు. నీలక్కల్ బేస్ వద్ద పూర్తిస్థాయి ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. శబరిమల చరిత్రలోనే తొలిసారి పంపాబేస్, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. అటు అయ్యప్పస్వామి వంశస్తుల రాజ్యంగా పేర్కొనే పందలం వద్ద కూడా తాత్కాలిక డిస్పెన్సరీలు ఏర్పాటయ్యాయి. శబరిమలకు వచ్చే మార్గాల్లో అడూర్, వడసేరిక్కర, పథనంతిట్టల్లోనూ 24 గంటలు పనిచేసే ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయి.

### భక్తులకు ప్రభుత్వ సూచనలు

ప్రస్తుతం వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్న వారు తమ వైద్య రికార్డులను వెంట తెచ్చుకోవాలి

శబరి యాత్రకు కొద్దిరోజుల ముందు నుంచి నడక, తేలికపాటి వ్యాయామాలు చేయాలి

పంపాబేస్ నుంచి కొండను ఎక్కేప్పుడు వేగం పనికిరాదు. నిదానంగా కొండను అధిరోహించాలి. అవసరమైతే.. తరచూ విశ్రాంతి తీసుకోవాలి

కొండను అధిరోహించేప్పుడు అలసట, ఛాతీ నొప్పి రావడం, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా అనిపిస్తే.. తక్షణం వైద్య సాయం కోసం 04735 203232 నంబరుకు కాల్ చేయాలి

కాచి, చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి

వివిధ వ్యాధులతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాల్లో లభించే చిరుతిళ్లను తినకూడదు

నీలిమల, శరణ్‌గుత్తి ప్రాంతాల్లో పాములను పట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ విషకీటకాలు కరిస్తే.. వెంటనే 04735 203232 నంబరుకు కాల్ చేయాలి. తాత్కాలిక వైద్య శిబిరాల్లో పాముకాటుకు విరుగుడు ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయి

## నవంబర్ 19న బిహార్‌లో కొత్త ప్రభుత్వం



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. నవంబర్ 19న లేదా నవంబర్ 20 కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరనుంది. పట్నాలోని గాంధీ మైదానంలో ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే.. ప్రధాని నరేంద్ర మోడీ షెడ్యూల్‌ను బట్టి ఈ రెండు తేదీల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉండనుందని సమాచారం. బిహార్ అసెంబ్లీకి జరిగిన 18వ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ 202 సీట్లు గెలుపొంది అధికారాన్ని నిలబెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జాబితాను గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు ఎన్నికల సంఘం సమర్పించనుంది. అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన రానుంది. ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిన నితీశ్ కుమార్ నవంబర్ 17న సోమవారం క్యాబినెట్‌తో సమావేశం కానున్నారు. ఆ తర్వాత రాజ్‌భవన్‌కు వెళ్లి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వనున్నారు. గెలుపొందిన ఎన్డీఏ అభ్యర్థులు సమావేశమై తమ కూటమి నాయకుడిని ఎన్నుకుంటారు. అందరూ అమోదించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. గత పదమూడు పర్యాయాలు బిహార్‌ను ఏలుతున్న నితీశ్ మరోసారి సీఎం కుర్చీలో కూర్చోవడం లాంఛనమే కానుంది.

### డబుల్ సెంచరీ

యావత్ దేశం ఆసక్తికనబరిచిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. అధికారంలోకి రావాలనుకున్న మహాఘట్‌బంధన్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు విడతల్లో 243 స్థానాలకు జరిగిన ఎలక్షన్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డేఏ 202 స్థానాల్లో గెలుపొందింది.. మరో 12 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మహాఘట్‌బంధన్ బలపరిచిన సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ విజయం సాధించారు. కానీ, ఆయనకు అధికారం మరోసారి కలగానే మిగిలింది. ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయనేతగా రాణించాలనుకున్న ప్రశాంత్ కిశోర్‌ను ఓటర్లు తిరస్కరించారు. ఇక చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలి



**అమరావతి** : భారత రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈ కాలంలో అనేక సవరణలు, రిజర్వేషన్లను రాజ్యాంగం అవకాశం కల్పించిందిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లోనూ చట్టం చేశారని, ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ ఉండాలనేది తన అభిప్రాయమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పాల్గొని ‘ ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్’ అనే అంశంపై ప్రసంగించారు జస్టిస్ గవాయ్ మాట్లాడారు. రాజ్యాంగం గొప్పదనం గురించి మాట్లాడే అవకాశం తనకు రావడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలపై అసమానత రూపుమాపేందుకు జ్యోతి రావ్ ఫులే ఎంతో కృషి చేశారని, పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు సమానత్వం ఉండాలనేది సుప్రీంకోర్టు విధానం. న్యాయ రంగంలో మహిళలు రాణిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అద్భుతమైన రాజ్యాంగాన్ని మనకిచ్చారని అన్నారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో నిపుణులను అందించే సత్తా భారత్‌కు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని వెల్లడించారు. వ్యవస్థలోని లోపాను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## కూలిన రాతి గని.. శిథిలాల కింద 15 మంది కార్మికులు

**సోనభద్ర:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. సోన్ భద్రలో గని కూలిపోయింది. శిథిలాల కింద 15 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఒక మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికీ తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సోనభద్రలోని ఒబ్రా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిల్లీ మార్కుండి మైనింగ్ ప్రాంతంలో శనివారం రాత్రి ఆ ఘటన జరిగింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ పాటు రెండు ప్రైవేట్ కంపెనీల రక్షణ బృందాలు, ఒబ్రా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ బృందం రక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బద్రినాథ్ సింగ్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అదనపు పరికరాలు, యంత్రాలతో సహాయక చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ప్రమాద సమయంలో తొమ్మిది కంప్రెసర్లు పనిచేస్తుండగా, ప్రతి కంప్రెసర్ వద్ద ఒక్కొక్కరు విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## క్షమాపణలు చెప్పకపోతే చట్టపరమైన చర్యలు తప్పవ్..

టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చేసిన ఆరోపణలను పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ తోసిపుచ్చారు. రాజ్ భవన్‌లో ఆయుధాలు ఇస్తున్నారని చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు నిరాధారమని.. క్షమాపణలు చెప్పకపోతే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. సొంత రాష్ట్ర పోలీసులను నమ్మడం లేదా? దీని వెనుక అంతర్గత రాజకీయాలు ఉన్నాయా? అంటూ ఆయన ప్రశ్నించారు. రాజ్‌భవన్‌లో ఆయుధాలు కోసం వెతకడం అంటే అంధుడు చీకటి గదిలో నల్లపిల్లి కోసం వెతుకుతున్నట్లుగా ఉంటుందంటూ ఎద్దేవా చేశారు. రాజ్‌భవన్ ప్రజల కోసం తెరిచే ఉందని.. ఉదయం 5గంటల నుంచి సామాన్య ప్రజలు, పౌర సమాజం సభ్యులు, మీడియా రాజ్‌భవన్‌కు వచ్చి ఆయుధాలు ఉన్నాయో లేవో చూసుకోవచ్చన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీపై అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయ పరిచే వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. అక్కడక్కడ కొన్ని కలుపు మొక్కలు, గంజాయి మొక్కలు ఉన్నాయి, వాటిని ఏరి పారేయాలి అని సంపత్ కుమార్ అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితం తర్వాత కాంగ్రెస్ పార్టీకి మంచి వాతావరణం ఉందని అర్థమైంది. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించామని ఏమాత్రం అదమరిచి వ్యవహరించినా ఆగమైపోతాం. ఈ మంచి వాతావరణాన్ని సమిష్టి కృషిని ఇదే అదునుగా చేసుకుని పార్టీని ప్రభుత్వాన్ని అన్ని వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అంటున్నాను. ఐదేండ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో రెండేండ్లు పూర్తయింది. చివరి ఏడాదంతా ఎన్నికల హడావుడి ఉంటుంది అని సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్త నుంచి ఏఐసీసీ కార్యకర్త వరకు, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. పార్టీని సమన్వయ పరిచే విషయంలో అనేక వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. దయచేసి దాని మీద దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రక్షాళన చేసే క్రమంలో పనితీరును బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. పనితీరులో ఎవరు ఏ మేరకు సఫలీకృతులయ్యారో బేరీజు వేసుకొని ప్రక్షాళన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నా. అనేక శక్తులను కూడగట్టుకోవాలని ఆ రోజు అనేక మంది వచ్చారు. ఈరోజు అనేక స్థాయిల్లో పని చేశారు. కాంగ్రెస్ వాదిగా చెబుతున్నా.. చనిపోయే వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండే కార్యకర్తగా చెబుతున్నా. ఆనాడు ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి సమక్షంలో ఉప్పెనలా వచ్చిన ప్రభంజనంలో గెలుస్తామని, అధికారంలోకి వస్తామని వచ్చిన వాళ్లు ఉన్నారు. రేపు రెండు మూడేండ్ల తర్వాత పరిస్థితులు మారితే వారు ఎక్కడ ఉంటారో తెలియదు. కానీ మేం అయితే పార్టీలోనే ఉంటాం కాబట్టి, వీటన్నింటినీ బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నాం. అందరి పనితీరుపై అన్ని స్థాయిల్లో పరిశీలన జరగాలి. ప్రతి ఒక్కరి పనితీరును పునఃపరిశీలించి ప్రక్షాళన చేయాలని కోరుతున్నానని సంపత్ కుమార్ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం ఫోకస్?!

**హైదరాబాద్ :** ప్రభుత్వ పరంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను పక్కనపెట్టి పార్టీ పరమైన రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. 50 శాతం మించి రిజర్వేషన్ల అమలుకు కోర్టు అంగీకరించక పోవటంతో పాత పద్ధతి ప్రకారమే ముందుకెళ్లాలని అనుకుంటున్నట్టు తెలిసింది. 57వసారి శనివారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ పరమైన రిజర్వేషన్ల ప్రతిపాదనను కాంగ్రెస్ అధిష్ఠానం ముందు పెట్టగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు అనుగుణంగా డిసెంబర్ తొలివారంలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7తో రెండేండ్లు పూర్తికానున్నాయి. ఈ రెండేండ్లలో తాము చేసిన పనులను ప్రజల ముందు పెట్టడానికి వేడుక నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈలోపే స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైతే ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. కాబట్టి వేడుకలకు వీలుపడదని భావించి షెడ్యూల్ జారీని డిసెంబర్ రెండోవారానికి వాయిదా వేసినట్టు తెలిసింది. వేడుక పూర్తయిన రోజు, లేదా మరుసటి రోజు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయత్తం కావాలని ప్రభుత్వ పెద్దలు అధికారులకు సూచించినట్టు సమాచారం.

**గ్రామాల్లో కుంటుపడిన పాలన**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. గ్రామీణ పాలన అస్తవ్యస్తంగా మారుతోంది. 2024 జులై నాటికి స్థానిక సంస్థల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక అధికారుల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లో పాలన కొనసాగుతోంది. దీంతో కేంద్రం నుంచి ఏడాదికి రూ.1,500 కోట్లకుపైగా రావాల్సిన నిధులు ఆగిపోయాయి. దీంతో అక్కడ పాలన వ్యవస్థ కుంటుపడింది.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అధికారికంగా కల్పించి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో ముందుకు వెళ్తున్నాయి. అయితే రిజర్వేషన్ల అమలు కోసం పక్కా ప్రణాళికతో వెళ్లుతున్న ప్రభుత్వానికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు వీలుగా అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకొచ్చినా ఆర్డినెన్స్ తెచ్చినా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మోకాలు అడ్డుతూ వస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

**డిసెంబర్ చివరిలోపు ఎన్నికలు**

రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండల పరిషత్తు అధ్యక్షులు, 565 జిల్లా పరిషత్తులు, 5,749 ఎంపీటీసీలు, 12,733 పంచాయతీలు, లక్షా 12 వేల 288 వార్డు సభ్యులకు జరగాల్సిన ఎన్నికలు అర్ధాంతరంగా ఆగాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో రాష్ట్రవ్యాప్తంగా సానుకూల వాతావరణం ఏర్పడింది. ఇది కాంగ్రెస్‌కు లాభం చేకూరుస్తుందని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల చివర లోపల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశం**

అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై స్పష్టత లేకపోవడం, న్యాయస్థానంలో కేసు పెండింగ్ ఉండడం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని రేపు జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ సమావేశంలో తీసుకునే నిర్ణయం మేరకు ముందుకు వెళ్లాలని యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కేసు విచారణలో ఉన్నందున చట్ట ప్రకారం అధికారికంగా వెంటనే అమలు వీలుకాకపోతే పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈ అంశంపై కూలంకుశంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయం తెలియాల్సి ఉంది.


**కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం తూట్లు**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పంచాయతీ ఎన్నికల అంశాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లగా, ముందుకు వెళ్లండని చెప్పినట్టు సమాచారం. అయితే, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ కూడా చేసింది. కానీ, ఇప్పుడు ప్రభుత్వ పరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నది. పాత పద్ధతిలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని భావిస్తున్నది. కాంగ్రెస్ నిర్ణయంపై బీసీ జేఏసీ భగ్గుమంటున్నది.

**ఢిల్లీలోకి వెళ్లిన సీఎం, డిప్యూటీ సీఎం**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించిన నవీన్‌యాదవ్‌ను, ఆయన విజయానికి సీఎం రేవంత్?రెడ్డి నేతృత్వంలో కృషి చేసిన పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కాంగ్రెస్? అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే అభినందించారు. శనివారం నవీన్?కుమార్?ను వెంటబెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్? వ్యవహారాల ఇన్?ఛార్జి మీనాక్షి నటరాజన్?, పీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్? గౌడ్?లు లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్?గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్?లను కలిశారు. వారికి పార్టీ అభ్యర్థి సాధించిన ఘన విజయం, అందుకోసం నాయకులు, శ్రేణులు శ్రమించిన తీరును వివరించారు.

# కార్తిక మాసం - పిల్లలమర్రి మానుకు పూజలు చేసేందుకు తరలివస్తున్న భక్తజనం



అడవి తల్లికే అందం తెస్తుంది. మనిషికి ఆరోగ్యం, జీవరాసులకు ఆవాసం, భక్తులకు ఆధ్యాత్మికత ఇవన్నీ మర్రివృక్షం ఒక్కటే అందించగల విశేష లక్షణాలు. అందుకే మర్రిని భారతదేశం జాతీయ వృక్షంగా ఆవిష్కరించారు. ప్రకృతితో పాటు పురాణాల్లోనూ, ప్రజల విశ్వాసాల్లోనూ మర్రి చెట్టుకు ప్రత్యేక స్థానం ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మర్రి వృక్షాల వైభవం, చరిత్ర, పురాతన గ్రామాల సాంస్కృతిక మూలాలను గుర్తు చేస్తూ తరతరాలుగా నిలిచిపోయింది. ఎక్కడికెళ్లినా దృఢమైన ఊడలతో, విస్తారమైన కొమ్మలతో మర్రి మనల్ని ఆహ్వానిస్తున్నట్లు ఉంటుంది.

**పర్యావరణ ప్రేమికులను ఆకర్షిస్తున్న వృక్షాలు**

పాలమూరు గ్రామీణ ప్రాంతాల్లో మర్రిచెట్టు అనేది కేవలం పచ్చదనం కాదు. అది గ్రామ సంస్కృతికి ప్రతీక. ప్రతి పల్లెలో, ప్రతి దేవాలయాల ప్రాంగణంలో మర్రి, రావి, వేప వంటి వృక్షాలు తప్పనిసరిగా ఉంటాయి. ముఖ్యంగా మర్రిచెట్టు భక్తులకు ఆధ్యాత్మికతకు నిలువెత్తు నిదర్శనం. మర్రికాండంలో విష్ణుమూర్తి, వేర్లలో శివుడు, పైభాగంలో బ్రహ్మ నివసిస్తారని ప్రజల విశ్వాసం. అందుకే కార్తిక మాసంలో ఈ చెట్లకు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అప్పన్నపల్లి ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో, నవాబ్‌పేట మండలం పోమాల్, కొత్తపల్లిలోనూ విశాలమైన వృక్షాలు పర్యావరణ ప్రేమికులను ఆకర్షిస్తున్నాయి.

**పాలమూరి గర్వకారణం**

పాలమూరు అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పిల్లలమర్రి. నగరానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ మహా వృక్షానికి 750 ఏళ్ల చరిత్ర ఉన్నదని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. మూడు ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ మర్రిమాను దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకట్టుకుంటోంది. పాలమూరు వర్సిటీ లోగోలో కూడా ఈ చెట్టుకు స్థానం కల్పించడం దీని విశిష్టతకు నిదర్శనం. ప్రకృతికి, పర్యావరణానికి, వృక్ష సంపదకు పాలమూరు ప్రజల గౌరవాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

అమరచింత మండలంలోని సింగంపేట బాట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న మరో మహా వృక్షం కూడా దాదాపు లెక్కలేనన్ని తరాలుగా నిలిచివుంది. దీనికి 300 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇదే విధంగా ఏనుగొండ, కోయిలకొండ మండలం ఆచార్యపూర్ వీరభద్రాలయం, జడ్చర్ల బూరెడ్డిపల్లి పరిసరాల్లోనూ వందల ఏళ్లనాటి మర్రి మానులు ప్రకృతి వైభవాన్ని నేటికి చాటుతున్నాయి.

**ఔషధ గుణాలకు నిలువెత్తు ఆధారం**

మర్రిచెట్టు కేవలం పూజా స్థలం మాత్రమే కాదు. అది ఔషధ గుణాల సమాహారం. మర్రి బెరడు, ఆకులు, మర్రిపాలు, పళ్లు.. ఇవన్నీ ఆయుర్వేద వైద్యంలో వాడబడతాయి. చిన్నపాటి చర్మ వ్యాధులు, క్షతాలు, గాయాల చికిత్సలో మర్రిపాలు కీలక పాత్ర పోషిస్తాయి. మర్రి ఆకులతో చేసే విస్తరాకుల్లో భోజనం చేయడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు చెబుతారు. ఈ ఆకుల్లో శరీరానికి అవసరమైన సాత్విక శక్తి, శుద్ధి లక్షణాలు ఉంటాయి. మర్రిచెట్టు నీడలో గాలి శుద్ధితం, చల్లదనం సహజంగా లభిస్తాయి. మర్రి చుట్టూ ఉండే చిన్న జీవరాశులు, పక్షులు, పురుగులకు ఆవాసమై ప్రకృతిని సంరక్షిస్తోందని పర్యావరణ ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వెజి'ట్రబుల్స్'

-మొదటిపేజీ తరువాయి

రేట్లు తక్కువగా ఉంటాయ్. ఈ ఏడాది పరిస్థితి రివర్స్? అయ్యింది. వరుస వర్షాలు, మొంథా తుఫాన్ ఎఫెక్‌తో కూరగాయల దిగుబడి భారీగా తగ్గింది. అలాగే రవాణా మార్గాలకు ఆటంకం కలుగడం, రవాణా ఖర్చులు పెరగడంతోనూ మార్కెట్లకు కూరగాయల దిగుమతులు తగ్గుతున్నాయి. ఇటు కొత్త పంట చేతికి అందడానికి సమయం పట్టడంతో మార్కెట్‌లో కొరత ఏర్పడుతోంది. ఫలితంగా కూరగాయల ధరలు మండుతున్నాయ్.

**పాత-కొత్త రేట్లకు మధ్య తేడాని ఓసారి చూద్దాం..**

తుఫాన్‌కి ముందు టమటా 30 నుంచి 40 రూపాయలుండేది. ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలు పలుకుతోంది. ఆకు కూరలు ఏవైనా తుఫాన్‌కి ముందు కట్ట 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 80 నుంచి 100 రూపాయలుంది. అప్పుడు గోరు చిక్కుడు 30 నుంచి 40 రూపాయలుంటే ఇప్పుడు 60 నుంచి 65 రూపాయలకు పెరిగింది. ఇకప్పుడు 30 నుంచి 40 రూపాయలకే ఇంటకొచ్చే బెండకాయ ఇప్పుడు హాఫ్ సెంచరీ దాటేసింది. 40 నుంచి 45 రూపాయలుండే బీరకాయ ఇప్పుడు 70 నుంచి 80 పెడితేగానీ సంచిలోకి రానంటోంది. కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్య జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 500లతో కూరగాయలు కొనుగోలు చేస్తే చిన్న కుటుంబానికి సైతం వారం రోజులు రావట్లేదంటున్నారు. మొత్తంగా పేద, సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సబ్సిడీపై కూరగాయలు అందించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు అందని ఆరోగ్యశ్రీ నిధులు

-మొదటిపేజీ తరువాయి

కొంతమేర బకాయిల్ని సర్కారు విడుదల చేస్తోంది. అయితే సర్కారు ఆసుపత్రులకు మాత్రం నిధులు అందక పోవడంతో పెద్దమొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి.

**పలు సేవలకు విఘాతం**

ఈ సంవత్సరం జనవరి తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు విడుదల కాకపోవడంతో పలు సేవలకు విఘాతం కలుగుతోంది. హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి తప్ప మిగతా ప్రభుత్వ ఆసుపత్రులకు 'తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ' (టీజీఎంఎస్‌ఐడీసీ) ఔషధాలు, వైద్య పరికరాలను సరఫరా చేస్తుంది. బోధనాసుపత్రుల అవసరాల్లో 80% సరఫరా చేస్తుండగా మిగతా 20% మందులు, పరికరాలను ప్రభుత్వం ఇచ్చే 'మెడిసిన్ బడ్జెట్', ఆరోగ్యశ్రీ పథకంలోని రివాల్వింగ్ ఫండ్ నుంచి వినియోగించుకోవచ్చు.

**రూ.300 కోట్లకు పైగా బకాయిలు**

అయితే మెడిసిన్ బడ్జెట్ అరకొరగానే అందుతోంది. కనీసం ఆరోగ్యశ్రీ నిధులను వాడుకుందామన్నా ఆ నిధులూ రాక సర్కారు ఆసుపత్రుల్లో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.300 కోట్లకు పైగా బకాయిలు విడుదల కావాల్సి ఉంది.

**ఎంఎన్‌జేకే రూ.వంద కోట్లు :**

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి రూ.100 కోట్ల వరకు రావాలి. ఈ ఆసుపత్రి నేరుగా ఔషధాలు కొనుగోలు చేస్తుంది. నిధుల్లేక రూ.20 కోట్ల వరకు బిల్లులు చెల్లించలేని పరిస్థితి. హైదరాబాద్‌లో నిత్యం వేల మంది రోగులు వచ్చే గాంధీ ఆసుపత్రికి రూ.56 కోట్ల వరకు అందాల్సి ఉంది. ఈ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగంలోని ఆపరేషన్ థియేటర్లలో లైట్లు కూడా లేని దుస్థితి నెలకొంది. ఓపీలో గ్లౌజులు లేవని కొందరు వైద్యులు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రికి రూ.వంద కోట్ల వరకు, వరంగల్ ఎంజీఎంకు రూ.35 కోట్లు, ఆదిలాబాద్ రిమ్స్, నిజామాబాద్, కరీంనగర్ జీజీహెచ్?లకు రూ. పదేసి కోట్ల చొప్పున అందాలి. ఓ ఏజెన్సీ ప్రాంతంలో నడిచే ప్రభుత్వ ఆసుత్రికి రూ. లక్షల్లో బకాయిలు చెల్లించాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఆరోగ్యశ్రీ నిధిలో అందుబాటులో ఉన్నవి రూ.2,500 మాత్రమే. ఆరోగ్యశ్రీ నిధులుంటే ఔషధాలు, వైద్య పరికరాలు, ఇన్?ప్లాంట్లను కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. వైద్యులకు కూడా ఈ నిధి నుంచి ప్రోత్సాహం అందుతుంది. చికిత్స పూర్తయిన తర్వాత రోగులకు ప్రయాణ ఛార్జీలను ఇందులో నుంచి ఇవ్వాలన్న నిబంధనలు ఉన్నాయి. రక్త పరీక్షల యంత్రాలను, రీయేజెంట్లనూ (రసాయనాలు) పథకంలోని రివాల్వింగ్? నిధి నుంచి కొనుగోలు చేయొచ్చు. కానీ నిధులు లేక ఈ పనులన్నీ ఆగిపోయాయి.

## షూటర్ ధనుష్‌కు తెలంగాణ సర్కార్ భారీ నజరానా



టోక్యో వేదికగా జరుగుతున్న డెఫ్లంపిక్స్‌లో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ అదరగొట్టాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో శ్రీకాంత్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. దనుష్ ఫైనల్లో 252.2 పాయింట్లతో అగ్రస్దానంలో నిలిచాడు. తద్వారా డెఫ్లంపిక్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం ఫైనల్లో అత్యధిక పాయింట్ల సాధించిన షూటర్‌గా శ్రీకాంత్ వరల్డ్ రికార్డు సృష్టించాడు. సూరత్‌కు చెందిన మరో షూటర్ మహ్మద్ వానియా 250.1 పాయింట్లతో రజత పతకం సొంతం చేసుకున్నాడు. దీంతో రెండు పతకాలూ భారత్‌కే దక్కాయి.

**భారీ నజరానా..**

ఇక ఈ డెఫ్లంపిక్స్‌లో సత్తాచాటిన ధనుష్ శ్రీకాంత్‌కు తెలంగాణ సర్కార్ భారీ నజరానా ప్రకటించింది. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం కోటి 20 లక్షలు రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. ఆదివారం (నవంబర్ 16) హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

## 21న హైదరాబాద్‌లో పర్యటించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**హైదరాబాద్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21న హైదరాబాద్ నగరంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పోలీసులు భద్రతా చర్యలపై నిమగ్నమయ్యారు. ఇక 21న మధ్యాహ్నం 1.10 గంటలకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు ద్రౌపది ముర్ము చేరుకుంటారు. మ. 1.30 గంటలకు రాజ్‌భవన్‌కు చేరుకుని, అక్కడే లంచ్ చేయనున్నారు. మధ్యాహ్నం 3.25 గంటల వరకు రాజ్‌భవన్‌లోనే రాష్ట్రపతి విశ్రాంతి తీసుకోనున్నారు. మ. 3.50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 6:15 గంటలకు తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రికి రాజ్‌భవన్‌లోనే ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పుట్టపర్తికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బయలుదేరనున్నారు.

# పోలీస్ జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్







**జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు**

**మెదక్,నవంబర్16(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది మరియు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండు జట్లు ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి.మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్‌కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ బ్యాటింగ్ ఎంచుకుంన్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు.తదుపరి ఇన్నింగ్స్‌లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది.2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది.చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు చేసి జట్టుకు విజయాన్ని అందించారు. మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐకి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు,విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు,జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్–మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతిత్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు.జిల్లా యువతకు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపులు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్,మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్,ఏఆర్ డియస్పి రంగానాయక్,సీఐలు వెంకట రాజాగౌడ్,రాజా శేఖర్ రెడ్డి,జర్జ్,ఆర్ఐలు శైలందర్ రామకృష్ణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్,జర్నలిస్ట్ మిత్రులు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నారాయణఖేడ్‌లో బస్సు జాత

**అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు..**
**ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఐ కట్టుబాట..**
**పశ్య పద్మ**



**నారాయణఖేడ్,నవంబర్16 (సూర్యరేఖ)** సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బస్సు జాత నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నేతలు ప్రణామాలు అర్పించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.ఆనంద్ అధ్యక్షత వహించారు.అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ మాట్లాడుతూ...భారత రాజకీయ ప్రస్థానంలో సిపిఐ పోషించిన పాత్రను విపులంగా వివరించారు.దేశంలో పదుల సంఖ్యలో రాజకీయ పార్టీలు పుట్టి మాయమైనప్పటికీ,సిపిఐ మాత్రం తన సిద్ధాంతాలు, ప్రజల పట్ల నిబద్ధత,పోరాట స్ఫూర్తి వల్ల శతాబ్ద కాలంగా ప్రజల మధ్య మరింత బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరగబడి ప్రజలకు న్యాయం చేసిన మొదటి శక్తి సిపిఐ అని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించిన త్యాగం వల్లే పది లక్షల మంది రైతులకు భూములు అందాయని,ఆ పోరాటం భారత భూసంస్కరణల చరిత్రలో అత్యంత గొప్ప ఘట్టమని పేర్కొన్నారు.

**మంజీరా పరివాహక ప్రాంత రైతులకు నీటి కోసం అల్లాడింపులు..**

మంజీరా పరివాహక ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయిపల్లి ప్రాంతంలో నూతన ప్రాజెక్ట్ నిర్మించడం అత్యవసరం కావడంతో అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు సంవత్సరాల తరబడి ఆశించి ఏం లభించక,తోటలు ఎండిపోతున్నాయని,ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.రైతులు తమ భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు కనుక, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.

**ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలి..**

యువత నిరుద్యోగ సమస్య ప్రాంతంలో పెరుగుతోందని పశ్యపద్మ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చని ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ బహిరంగ సభకు ప్రజలు కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలివుల్ల ఖాద్రి,రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్రప్రసాద్ అలాగే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి దత్తు రెడ్డి,సిహెచ్ అశోక్ కౌన్సిల్ సభ్యులు చిరంజీవి, ఇసాక్ సతీష్ స్థానిక నాయకులు పుప్పాల అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ పట్టణం నుండి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు అధ్వానంగా తయారైన రహదారి

**సోషల్ వర్కర్ బ్యాటరీ రాజు**





**నారాయణపేటజిల్లాప్రతినిధి, నవంబర్16 (సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా మక్తల్ నియోజకవర్గం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే 30కిలో మీటర్ల రహదారి అత్యంత అద్వానంగా తయారయింది. 60కిలో మీటర్లు ఉన్న పాలమూరుకి తొందరగా చేరుకుంటాం కానీ, 30కిలో మీటర్లు ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే అంతే సమయం పడుతుందని సోషల్ వర్కర్ బ్యాటరీ రాజు తెలిపారు.మరీ ముఖ్యంగా మక్తల్ పట్టణంలోని ఎస్బిఐ రోడ్డులో పరిస్థితి దారుణంగా తయారైందని ఇంత దారుణం అంటే ప్రతి రెండు రోజులకొక భారీ వాహనం రోడ్డుపై గుంతలలో చిక్కుకుంటుందని మరో 15 రోజుల వ్యవధిలో పడమటి ఆంజనేయస్వామి జాతర మక్తల్ పట్టణంలో ప్రారంభమవుతుందని ఈ జాతరకు వివిధ జిల్లాలు గ్రామాల నుండి భక్తులు భారీగా ట్రాక్టర్లు,ఎడ్లబండ్లపై భక్తులు ఇక్కడికి చేరుకుంటారని, ఈ రోడ్డులో ప్రయాణాన్ని వీలైనంత నెమ్మదిగా సాగే విధంగా శాయశక్తుల కృషి చేస్తుంటారు.మరి వీరి కృషికి నాయకులు బ్రేక్ వేస్తారా.?2026 వరకు జాతర అలాగే వదిలేస్తారా.? వేచిచూడాలని,బ్యాటరీ రాజు పత్రికాముఖంగా తెలిపారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్ ఖేల్...ఖతం...

## బైబై... టాటా... గుడ్ బై... గయా

బిహార్ ఎన్నికల చిత్రం స్పష్టమైంది. 243 స్థానాల్లో 203 స్థానాలతో ఎన్డీఏ రికార్డు విజయం దిశగా దూసుకుపోయింది, మహాకూటమి ఖాతాలో 35 సీట్లు మాత్రమే వస్తున్నాయి. 2020తో పోలిస్తే ఎన్డీఏ 70కి పైగా సీట్లు సాధించగా, మహాకూటమికి అంతే నష్టం జరిగింది. కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది, కేవలం 4 సీట్లు మాత్రమే సాధించింది. కాంగ్రెస్ మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. అయితే ఇది కొత్తేమీ కాదు, 2014 నుంచి 2025 వరకు చూస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ఓటమికి అలవాటు పడి ఉంటుంది.అయితే, గత 11 ఏళ్లలో కాంగ్రెస్ ఎన్ని ఎన్నికల్లో ఓడిపోయిందో, ఏయే రాష్ట్రాల్లో ఓడిపోయింది గత 11 ఏళ్లలో మూడుసార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇది 11 సంవత్సరాల వ్యవధిలో మూడు పూర్తి సైకిల్స్‌ను కవర్ చేస్తుంది.మొదటి ఎన్నిక- 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 7 నుంచి మే 12 వరకు 9 దశల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 543 స్థానాలకు 8,251 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 66.4 శాతం పోలింగ్ నమోదైంది, ఇది అప్పటి వరకు అత్యధికం. ఫలితాల్లో బీజేపీ 282 సీట్లు గెలుచుకుంది, ఇది 272 సీట్ల మెజారిటీ కంటే ఎక్కువ, అయితే కాంగ్రెస్ కేవలం 44 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఈ ఎన్నికల నుంచే కాంగ్రెస్ కేంద్రంలో అధికారం కోల్పోయింది.రెండో ఎన్నిక- 2019లో 17వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి, అప్పుడు ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు 7 దశల్లో పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా 543 సీట్లు ఉన్నాయి. 67.4 శాతం పోలింగ్ జరిగింది. బీజేపీ 303 సీట్లు సాధించగా, కాంగ్రెస్ కేవలం 52 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మూడో ఎన్నిక- 2024లో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 దశల్లో ఎన్నికలు జరిగాయి. 65.79% ఓటింగ్ జరిగింది. బీజేపీ 240 సీట్లు గెలుచుకోగా, ఎన్డీఏ మొత్తం 293 సీట్లు సాధించింది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుంది, ఇది 2014 తర్వాత అత్యుత్తమ ప్రదర్శన.ఈ ఎన్నికలు జాతీయ రాజకీయాలను బీజేపీ కేంద్రంగా మార్చాయి, ఇక్కడ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ బలమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది, దేశంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలోనూ, క్షేత్ర స్థాయిలోనూ ఆ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలపైన ఆధారపడి ఉండటంతో హస్తం పార్టీకి ఈ దుస్థితి పట్టింది. అదే కర్ణాటక, తెలంగాణలో జాతీయ పార్టీగానే కాంగ్రెస్ పోటీ చేసి అధికారంలోకి వచ్చింది. కానీ మిగిలిన చోట్ల ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్లపైనే ఆధారపడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 2004కు ముందు పరిస్థితులు ఏంటి? 2014 తర్వాత ఏంటి? అన్నది కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూస్తేనే అర్థమవుతుంది. పదేళ్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలాన్ని పెంచుకోలేకపోయింది.. నెహ్రూ కాలం నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలోనూ ఉత్తర్ ప్రదేశ్ లో కాంగ్రెస్ కు మంచి పట్టు ఉండేది. పటిష్టమైన ఓటు బ్యాంకు ఉండేది. కానీ రాను రాను రాహుల్ గాంధీ జమానాకు వచ్చే సరికి ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో తమ పట్టును కోల్పోయింది. ఒకప్పుడు ఈ ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పిడికిలి బిగించి గెలిచేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బీజేపీని తట్టుకోవాలంటే ప్రాంతీయ పార్టీలతో కలసి వెళ్లాలని అనుకోవడమే ఆ పార్టీ తనకు తానే ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చింది. కేవలం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మిగిలిన రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీల మద్దతు కోసం అర్రులు చాస్తుంది. బీహార్ లోనూ కాంగ్రెస్ పార్టీ ఆర్జేడీ బలపడటానికి పరోక్షంగా కారణమయింది. బలమైన కాంగ్రెస్ నేతలు విడిపోయి ప్రాంతీయ పార్టీలు పెట్టుకున్నారు. అది కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. మహారాష్ట్రలోనూ పొత్తులతోనే బరిలోకి దిగింది. ఒకప్పుడు బలమైన నాయకత్వం రాష్ట్రాల్లో ఉండేది. కానీ రానురాను రాష్ట్రాల్లో లీడర్ షిప్ బలహీనంగా మారింది. బీహార్ లోనూ అదే జరిగింది. మహా ఘట్ బంధన్ పేరుతో కూటమి ఏర్పాటు చేసుకున్నప్పటికీ, రాహుల్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేపట్టినప్పటికీ రాష్ట్రాల్లో బలహీనమవుతుంది. కాంగ్రెస్ బీహార్ లో సింగిల్ డిజిట్ కు పడిపోయినా ఆశ్చర్యం లేదు. ఎంఐఎం కంటే తక్కువ స్థానాల్లో లీడ్ లో ఉంది. అదీ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే అది మెజారిటీలో కనిపిస్తుంది. నిజానికి బీహార్ లో మోదీ, నితీష్ కుమార్ అంటే నమో కాంబినేషన్ బాగా వర్క్ అవుట్ అయింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు కూడా బాగా పనిచేశాయి. నితీష్ కుమార్ కు ముఖ్యంగా మహిళల ఓట్లు అనుకూలంగా ఏకపక్షంగా పడినట్లు కనిపిస్తుంది. నితీష్ కుమార్ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయడంతో అనేక కుటుంబాలు ఆనందంగా ఉన్నాయి. అలాగే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు నితీష్ కుమార్ పది వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేయడం కూడా కూటమికి కలిసి వచ్చింది. సీమాంచల్ లో ఆర్జేడీకి పట్టుంది. అలాంటి ప్రాంతంలోనూ బీజేపీ, జేడీయూలు గెలవడమంటే ప్రజలు ఇక ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించడానికి సిద్ధమయినట్లు కనిపించింది.ఇక ఎన్డీఏ కూటమి తొలి నుంచి ఒక పద్ధతి ప్రకారం వెళుతుంది. సీట్ల సర్దుబాటులోనూ ఎలాంటి అలకలు, ఇబ్బందులు లేకుండా చూసుకోగలిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ ను ప్రకటించింది. అదే సమయంలో అన్ని సామాజికవర్గాల నేతలను దగ్గరకు తీసుకుని ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నం ఎన్డీఏ కూటమి చేసింది. ఇక పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కానీ, ప్రచారంలో కానీ బీజేపీ కూటమి మహా ఘట్ బంధన్ కంటే ముందంజలో ఉంది. ఆర్జేడీ వస్తే అవినీతి హెచ్చుమీరిపోతుందన్న బీజేపీ అందులోనూ మోదీ పదే పదే చేసిన ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లింది. అన్నీ కలిసి బీజేపీ కూటమిని కలసి వచ్చినట్లే కనిపిస్తుంది. ఇక మోదీకి తిరుగులేదు. వరసగా ఒక్కొక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ను దానికి మద్దతిచ్చే పార్టీలను ఖతం చేస్తూ పోతుంది.దీన్ని బట్టి చూస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. అందుకే రాహుల్ గాంధీ డైలాగ్ లాగానే కాంగ్రెస్ ఖేల్...ఖతం... బైబై... టాటా... గుడ్ బై... గయా అన్న డైలాగు గుర్తుకొస్తుంది

సూర్య



# మహాచండీ హోమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)**ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద గల శ్రీబాల ఆంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహాచండీ హోమం ఘనంగా నిర్వహించారు. మహా చండి హోమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఆస్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీబాలాంజనేయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహాచండీ హోమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి నాగరాజు,నిరంజనాచారి,శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కృషితో అందుబాటులోకి దూదేకుల సంఘానికి కమ్యూనిటీ సెంటర్







**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని దూదేకుల సంఘానికి గొప్పగౌరవం దక్కింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషితో దూదేకుల వారి కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు.సుమారు రూ.7 కోట్ల విలువ చేసే 400 గజాల స్థలంలో మరో రూ.కోటిన్నర వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేయించారు.సోమవారం ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులకు,వారి కుటుంబాలకు కమ్యూనిటీ సెంటర్‌ను అధికారికంగా అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులు వారి కుటుంబ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,లను మర్యాద పూర్వకంగా కలిశారు.కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఘనంగా సత్కరించారు.

**-అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి..**
**-పరమేశ్వర్‌రెడ్డి**

ఎలాంటి సమస్యలున్నా ఏదైనా అభివృద్ధి, సంక్షేమానికి సంబంధిత అంశాలున్నా నాదృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి సహకారం స్థానిక కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి కృషితోనే కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వచ్చిందన్నారు.మీ అందరి కోసం నేను, కార్పొరేటర్ అన్ని వేళలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నాగుర్ బాషా,అల్లా భాషా, నడిపి మౌలానా పీరంబి చిన్న మస్తాన్,ఖాజా మౌలానా సిద్ధయ్య సిద్ధమ్మ,బక్క పీరయ్య,ఉసేన్, చిన్న మౌలానా కెఎన్ పీరయ్య మబ్బు రహమతుల్లా,ఎండి హుస్సేన్ ఖాజా భాషా పకీరయ్య,బాల పీరమ్మ నవీసాహబ్ రసూల్,నడిపి పేరయ్య,సీను, ఏసి సీను,అదంబి మౌళ్లబి,ఎండి రఫిక్,డీసీఎం భాషా డి.దస్తగిరి,ఎన్. భాషా,కాసిం కొత్తపల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రామ కృష్ణ ఆకారపు అరుణ్ ఈగ ఆంజనేయులు,సల్లా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పలువురు ఆసరా.!

**ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు..**





**నిజాంపేట,నవంబర్16 (సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన కాసుల బాధ రేణుక కీర్తిశేషులు ఎల్లయ్య,ల కుమార్తె శ్రేయ వివాహానికి పంజామహేందర్ పుస్తే మట్టెలు, చల్మేటి నరేందర్ రూ.10 వేలు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, రూ.5వేలు కొమ్మటసొమ్మ బాబు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని కొందరు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.వారి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామంతపూర్ లో ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ. జలీల్ పాషా**



**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని జలీల్ మంజీల్ లో గ్యార్మి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,మౌలానా మొయినుద్దీన్,శ్రీకాంత్ యాదవ్, వి,భాస్కర్,రవి,అజ్మత్ పాష ఎం.జంగయ్య, సత్యనారాయణ,భాస్కర్,రామంతాపూర్ నాయీముద్దీన్ మౌలానా మొయిన్ ఉద్దీన్ మౌలానా హాజీ,గౌస్ బాయ్,, పాషా మహమూద్ అజ్మత్, ఇస్మాయిల్ ఖాదీర్ వాసీద్ చెంచుల్ రాజమల్లు, వెంకటేశ్వర్లు నర్సింహా ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఏ జలీల్ పాషా మాట్లాడుతూ...గ్యార్మి పండగ కార్యక్రమంలో భాగస్వాములైన వారికి ఆఅల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గార్మి ఉత్సవాలకు హాజరైన అతిథులకు ఎంఏ జలీల్ పాషా ఘనంగా సత్కరించారు.

## అప్పకుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం..



**నారాయణపేటజిల్లాప్రతినిధి, నవంబర్15 (సూర్యరేఖ)** ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి ఆదేశాల మేరకు నారాయణ పేట మండలం అప్పకుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్ హౌసింగ్ ఏఈ శ్వేత,ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మంతు,మెంబెర్ పోషల్ రాజేష్ ఏఎంసి డైరెక్టర్ బోయ శరణప్ప,మండల నాయకులు గౌస్ రాజీరెడ్డి, గ్రామ నాయకులు కన్నిరెడ్డి,అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**కామారెడ్డి,నవంబర్16(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గంలోని రెడ్డిపేట గ్రామానికి చెందిన వడ్ల లలితకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ రెడ్డి నాయక్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. అలాగే గోడు గుమ్మడి తండా గ్రామానికి చెందిన మాలోతు సరోజకు రూ.60వేల చెక్కును మాజీ జెడ్పిటిసి సభ్యుడు మోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు.అనంతరం రెడ్డినాయక్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## మానవుడి జీవితంలో ఆరోగ్యమే మహాభాగ్యం..

**మిత్రకృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16(సూర్యరేఖ)** కార్వాన్ ప్రాంతంలోని మార్కండేయ భవనంలో మార్కండేయ భవన్ ట్రస్ట్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ కడిగే పాండయ్య,స్వర్గీయ సంకురి రామచంద్రయ్య,ల సంస్మరణార్థం ఉచిత ఆరోగ్య శిబిరం కార్వాన్ పద్మశాలి సంఘాల సమన్వయంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్,ఆయిందాల కృష్ణ(మిత్రకృష్ణ) హాజరైనారు.వారి చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర కృష్ణ మాట్లాడుతూ...మానవుడు తన జీవితంలో ఆరోగ్యంతో ఉండడమే మహాభాగ్యం అని,మనిషి ఆరోగ్యంగా ఉంటె ఏదైనా సాధించవచ్చున్నారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో డాక్టర్ సంకూరి నవనీత సర్జన్ గాంధీ హాస్పిటల్,వారి మిత్రబృందంతో కలసి ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జరీ,ఆర్థోపెడిక్ ఈఎన్టీ పీడియాట్రిషన్ కార్డియాలజి డెంటల్,గైనకాలజి,ఆప్తమాలజి డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచిత పరిక్షలు నిర్వహించి అవసరమనుకున్న వారికి ఉచితంగా మందులు అందించారు.

## ఘనంగా భగవాన్ బిర్సాముండా జయంతి మహా శోభాయాత్ర..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16(సూర్యరేఖ)** భగవాన్ బిర్సాముండా 150వ జయంతిని పురస్కరించుకొని గిరిజన గౌరవ దినోత్సవ మహా శోభాయాత్రను ట్యాంక్ బండ్ శ్రీస్వామి వివేకానంద విగ్రహం నుండి కొమురం భీమ్ విగ్రహం వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సావిత్రి ఠాకూర్ పాల్గొని భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు,ఎన్.గౌతమ్,గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమామహేంద్ర,భాగ్యనగర్ అధ్యక్షులు నిరంజన్ యాదవ్,గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనసమారాధన మన సంప్రదాయం







**వన భోజనంతో పుణ్యఫలం..**
**అందరూ కలిసిమెలసి ఉండాలి..**
**ముఖ్యఅతిథిగా కల్లూరు ఎస్సై జి.హరిత**

**ఖమ్మం జిల్లా,నవంబర్16(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వీరబ్రహ్మేంద్రనగర్ సమీపంలోని మామిడి తోటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల కార్తీక వనసమారాధన జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు ఎస్సై హరితని విశ్వబ్రాహ్మణ సంఘం సన్మానించి,విశ్వబ్రాహ్మణ సంఘంలో విద్యావంతులు మరియు వారి పిల్లలు అత్యున్నతమైన విద్యలో మొదటి స్థానంలో ఉన్నవారికి విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు అభినందించి వారికి షీల్డ్ బహుకరి శాలువాతో సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఆలపించిన పాటలు ఉత్తేజం నింపాయి. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మహిళలు పిల్లలు ఆటలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిల్కానగర్ డివిజన్లోని పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి..**
**కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్,ఫ్రీడమ్ పార్కు,నార్త్ కళ్యాణ్ పూరి పార్కులలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ విభాగం అధికారులతో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ ఫ్రీడమ్ పార్కులో గజబు చుట్టూ ఫ్లోరింగ్ పనులను ఫ్రీడమ్ పార్కులో నూతన బోర్ ఏర్పాటు తదితర పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించడం జరిగింది. నార్త్ కళ్యాణ్ పూరిలోని పార్కులో స్ట్రీట్ లైట్స్ కి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అన్నిటిని వెంటనే తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఓంకార్ సింగ్ వేణుగోపాల్ రెడ్డి హార్టికల్చర్ విభాగమ అధికారులు బాలు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ,ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు,జగన్ శ్యామ్ బంటి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనారాయణకాలనీలో విస్తృతంగా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం..**

**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణకాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. అదివారం ఉప్పల్ డివిజన్లోని రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి రజిత పరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డిని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. లక్ష్మీనారాయణకాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కాలనీలో సిసి రోడ్డు తోపాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి లక్ష్మీనారాయణకాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్,వెంకట్ రెడ్డి సురేందర్ రెడ్డి, మధుబాబు సుధాకర్ మురళిరెడ్డి దుర్గమదర్ వల్లి బెస్త రవి బిక్షపతిచారి అశోక్ గౌడ్, నిరంజన్,హరి, ఇస్తరాకుల శీను మీసాల రాములు మన్మధరావు, మల్లు భాయ్,పొట్టి యాదగిరి పరమేశ్వర్,లక్ష్మక్క, పోచం వేణు ఇస్మాయిల్ చాంద్ బాషా,మస్తాన్, నరసింహచారి భాస్కర్ టైలర్ రాజు,మోహన్ చారి, షేక్ మదర్ పూర్ణచందర్ రెడ్డి,శ్రీధర్ ప్రసాద్, తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలకు బస్సు మంజూరు చేసినందుకు అభినందనలు

**డాక్టర్ రాథోడ్ వాల్య.**

**కామారెడ్డి,నవంబర్16(సూర్యరేఖ)** ప్రభుత్వ వైద్య కళాశాలకు బస్సు మంజూరు చేసినందుకు కామారెడ్డి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాథోడ్ వాల్యా,వారి వైద్య బృందం,వైద్య విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాథోడ్ వాలియా మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్య కళాశాలకు ఒక బస్సును మంజూరు చేసినందుకు మా కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థులు స్థానిక ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బస్సు విద్యార్థుల రవాణా సమస్యలను పరిష్కరించడంలో, ముఖ్యంగా క్లినికల్ పోస్టింగ్‌లకు మరియు కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రామ్‌లకు వెళ్లడంలో ఎంతో సహాయపడుతుంది. విద్యార్థుల విద్యా మరియు ఆచరణాత్మక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మీరు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రశంసనీయం. ఈ సహకారం మా కళాశాల మెరుగైన విద్యా ప్రమాణాలను అందించడానికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత దోహదం చేస్తుంది. మీ ప్రోత్సాహానికి మరియు మద్దతుకు మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామన్నారు.



## ఈ నెల 28వ తేదీ వెలుగుగుట్ట చుట్టూ శ్రీమల్లికార్జున స్వామివారి ఊరేగింపు..



**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఈనెల18వ తేదీ మంగళవారం మాసశివరాత్రిని పురస్కరించుకొని సాయంత్రం 6గంటలకు వెలుగుగుట్ట చుట్టూ స్వామివారి ఊరేగింపు,గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు. కొమల్లపల్లి ఫణీశర్మ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గిరిప్రదక్షిణ వలన సకల కర్మలు,గ్రహ దారిద్ర్య దోషములు తొలగి అష్టైశ్వర్యములు,మోక్షము కలగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధించునని వారు తెలిపారు. భక్తులు ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో,పాదరక్షలు లేకుండా "ఓం నమః శివాయ"భగవన్ నామస్మరణలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లిన కోళ్ల వ్యాన్..




**నిజాంపేట,నవంబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల తాత్కాలిక వంతెన వద్ద అదుపుతప్పి కోళ్ల వ్యాన్ కల్వర్టులోకి దూసుకెళ్లింది. ఈ మేరకు వ్యాన్ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట నుండి రామాయంపేటకు వెళ్తున్న కోళ్ల వ్యాన్ రోడ్డు బాగుందని స్పీడ్ గా వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదాన్ని చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. భారీ వర్షాలకు కల్వర్టు కృంగిపోయి తాత్కాలిక కల్వర్టు ఏర్పాటు చేయడంతోనే నిత్యం వాహనదారులు రోడ్డు బాగుందనే ఉద్దేశంతో స్పీడ్ రావడం వల్ల అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెల్లడం జరుగుతుందని డ్రైవర్ తెలిపారు.

## కల్లూరు ఐకెపి వారి ఆధ్వర్యంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోలు..





**ఖమ్మం జిల్లా,నవంబర్16(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర )పంచాయితీ పరిధిలో ఐకెపి వారి త్రివేణి గ్రామ సమైక్య గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో,తెమ శాతాన్ని పరిశీలించి కాటలు నిర్వహిస్తున్నామని,ఏ రోజు కాటా వేసిన ధాన్యం ఆ రోజు మిల్లర్స్ కు పంపిస్తున్నామని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,దయానంద్ ఆదేశాలతో ప్రతి రైతు దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని,దళారులకు ధాన్యం అమ్మితే ప్రభుత్వ విచ్చే 500 బోనస్ రాదని కమిటీ సభ్యులు గ్రామ రైతులకు తెలియజేయటం జరిగింది

సూర్య
సోమవారం 17 నవంబర్ 2025

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి







**నిజాంపేట,నవంబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలగౌడ్(53)కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోడపట్ల మల్లేశం తండ్రి బుడపట్ల ఎర్ర మల్లయ్య(80) అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి పరామర్శించి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు.అలాగే నగరం గ్రామానికి చెందిన సురేష్,కు కరెంట్ షాక్ గాయలైన ఆయనను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కల్వకుంటకు చెందిన నేరోళ్ళ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి మావురంరాజు,నరేందర్ నాయక్,సుభాష్ నాయక్ ఎల్లం యాదవ్ దుర్గయ్య శివ మంగలినర్సింలు రాజునాయక్ మహేష్ రాజు అంజయ్య లింగం రెడ్డిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో బస్ స్టాండ్ కోసం 20 గుంటల భూమి దానం








**35 సంవత్సరాల నుండి బస్టాండ్ మంజూరు చేయలేదు..**
**బస్టాండ్ కట్టించండి లేదా.!**
**నా భూమి నేను వాపస్ తీసుకుంటానంటున్న**
**భూమి యజమాని చిన్నపాటి శ్రీనివాస్ రెడ్డి**

**నిజాంపేట,నవంబర్16(సూర్యరేఖ)** గ్రామ ప్రజల కోరిక మేరకు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిజాంపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే బస్టాండ్ లేక ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.బస్టాండ్ ఆర్టీసీ అధికారులు కట్టించినట్లయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరమవుతాయని,చదువుకునే విద్యార్థులకు కూడా ఎంతో సులభంగా ఉంటుందనే దృష్టితోనే మెదక్ జిల్లా ఆర్టిసి అధికారులకు 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని మండల కేంద్రానికి చెందిన చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజాంపేట గ్రామస్తులకు రోడ్డుమీద నిలవడానికి నీడ లేక వర్షంలో తడుస్తూ ఎండలో నిలబడుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్టితో ఆర్టీసీ అధికారులకు నా యొక్క సొంత పట్టా భూమిని ఆర్టీసీ అధికారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కానీ నిజాంపేట గ్రామంలో బస్టాండ్ కట్టించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 35 సంవత్సరాల నుండి 20 గుంటల భూమి ఆర్టీసీ అధికారుల పేరు మీదనే ఉన్నదని 6 నెలల క్రితం బస్టాండ్ స్థలం చుట్టూ ప్రహరీగోడ ఆర్టీసీ అధికారులు కట్టించడం జరిగిందని ఇప్పటివరకు బస్టాండ్ ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం10 సంవత్సరాలు కాలయాపన చేసింది కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నందున ఈ ప్రభుత్వంలోనైనా మండల కేంద్రంలో బస్టాండు మంజూరు చేసి కట్టించాలని లేనియెడల అట్టి స్థలాన్ని నేను తిరిగి స్వాధీనం చేసుకుంటానని అన్నారు.


# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలసిన చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు





**ఉప్పల్,నవంబర్16 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు,కార్యకర్తలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలలోని సంక్షేమం అభివృద్ధి,పార్టీ కార్యకలాపాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వారు సానుకూలంగా స్పందిస్తూ చిల్కానగర్ డివిజన్ ను అభివృద్ధిలో పథంలో మరింత ముందుకు నడిపిస్తానని కాలనీల్లో ఎలాంటి అసౌకర్యాలున్నా నా దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని, మీరు నిత్యం ప్రజలతో మమేకం కావాలని డివిజన్ నాయకులకు ఆదేశించారు. చిల్కానగర్ డివిజన్ లో అతిత్వరలో పార్టీ నూతన అధ్యక్షుని కూడా ఎన్నుకుందామని అందరం కలసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆయుర్వేద వైద్య శిబిరం..



**మందమర్రి,నవంబర్16(సూర్యరేఖ)** మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉదయం10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని కార్మికులు,వారి కుటుంబ సభ్యులు, ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ ఈ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

## జర్నలిస్టులకు ప్రతి నెలవేతనాలతో పాటు,కార్పోరేట్ విద్యా,వైద్యంను ఉచితంగా అందించాలి..

**జర్నలిస్టులకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తేవాలి..**
**ఓబిసి మోర్చానారాయణపేట జిల్లా నాయకులు బాలరాజ్ యాదవ్**



**నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్16 (సూర్యరేఖ)** నారాయణపేటజిల్లా ఓబిసి మోర్చా జిల్లా నాయకులు బాలరాజ్ యాదవ్ ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ప్రెస్ డే శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా స్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులకు ప్రతినెల15వేల గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే రిపోర్టర్లు అందరికీ కార్పోరేట్ స్కూల్స్,హాస్పిటల్లో విద్యా వైద్యాన్ని ఉచితంగాఅందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి10 లక్షల రూపాయలు సహాయంగా ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలపై అధికార పాలకులపై వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై దాడులు జరుగు తున్నాయన్నారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేకమైన రక్షణ చట్టంతేవాలని బాలరాజుయాదవ్ పేర్కొన్నారు.

## రెండు రోజులల్లో డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో 457మంది దొరికారు..




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16(సూర్యరేఖ)** రోడ్డు భద్రత కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఈ నెల 14,15వ తేదీలలో రెండు రోజుల పటు మద్యం తాగి వాహనాలు నడపడంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్లో మొత్తం 457మంది డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఓ్రప్రకటనలో పేర్కొన్నారు.వారిలో 377మంది ద్విచక్ర వాహన దారులు,27మంది త్రిచక్ర వాహనదారులు,53 మంది నాలుగు చక్రాల తదితర వాహనదారుల వాహన డ్రైవర్లు.బిఏసి స్థాయిలల్లో 30నుంచి50 శాతం83 కేసులు,51నుంచి100శాతం194 కేసులు, 101నుంచి150 శాతం104 కేసులు,151నుంచి200 శాతం44 కేసులు,201నుంచి250 శాతం14 కేసులు 251నుంచి300 శాతం14 కేసులు,300శాతం పైన 4 కేసులు నమోదు చేయబడ్డాయన్నారు.డ్రంక్ డ్రైవ్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని, ప్రయాణికులు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని వారు అభ్యర్థించారు.

# సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు కేంద్ర బిందువులుగా సరస్వతీ శిశుమందిరాలు



శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఐదు దశాబ్దాల ఆత్మీయ మహా సమ్మేళనం..





**మందమర్రి,నవంబర్16(సూర్యరేఖ)** విలువలతో కూడిన విద్యను అందిస్తూ,సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు కేంద్ర బిందువులుగా నిలిచిన సరస్వతి పీఠం ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణ అనంతరం శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 1972నుండి 2012విద్యా సంవత్సరం వరకు విద్యా పీఠంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రబంధకారిణిలచే మహాసమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు 40సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం అనంతరం కళ్యాణిఖని విద్యాపీఠం సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు,ఆచార్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదివారం మహాసమ్మేళన మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. ఉద్యోగ, వ్యాపార,ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్య మిత్రులందరూ ఒకచోట చేరి పరస్పరం ఆలింగణం చేసుకుని,ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకుని, చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకుని, గతంలో ఎదుర్కొన్న జీవితానుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ హాజరు కాగా కార్యక్రమ విశిష్ట అతిథులు వక్తలు దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు,విభాగ్ అధ్యక్షులు డాక్టర్ కె విష్ణువర్ధన్ రావు,లు మాట్లాడుతూ. హిందూ సంస్కృతి సంప్రదాయాలను చిన్ననాటి నుండే మన పండుగలు భక్తి,కథలు ఆత్మీయత మర్యాద గౌరవం, మంచి ఆచారాలను పిల్లలకు నేర్పించడం ద్వారా సామాజిక బృందావలోకనాన్ని పెంపొందిస్తుందని, ఇది పిల్లలను మంచి వ్యక్తులుగా సమాజానికి ఉపయోగకరులుగా తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని అన్నారు. వింత పోకడలు పోతున్న ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందాలంటే శిశు మందిర్ లాంటి విద్యా పీఠంలు అవసరం అని,పిల్లల జీవితంలో ఉత్తమ మార్గదర్శకత్వాన్ని కలిగించి,సమగ్ర పురోగతికి పాఠశాల కీలకమని అలాంటి విలువలతో కూడిన ప్రత్యేక పాఠ్యాంశాలతో విద్యా వికాసంలో విభిన్నమైన పాత్రను సరస్వతి విద్యా పీఠం పోషిస్తున్నాయని అన్నారు. దేశభక్తులు,దైవభక్తులు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తి నిర్మాణం జరగాలని అన్నారు. ఢిల్లీ బాంబులతో సావాసం చేస్తూ ఉగ్రవాద భావజాలంతో తీవ్రవాదులుగా తీర్చిదిద్దే చదువులు, అలాంటి వ్యక్తులు మనకు వద్దని శాంతిమయ విద్యను సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించడం మన విధానం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ...సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులందరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం జీవితంలో మరిచిపోలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ(డిఎంఎస్) సుంకి రత్నాకర్, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పూర్వ విద్యార్థి పరిషత్ సి. రాజిరెడ్డి పూర్వ విద్యార్థి పరిషత్ గుండం అశోక్ కుమార్ విభాగ్ కార్యదర్శి దహేగాం గోవిందరావు, జిల్లా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ,పాఠశాల అధ్యక్షులు బండారు సూరిబాబు,కార్యదర్శి దాసరి రాములు, ౦ంచిర్యాల విభాగ్ అకాడమిక్ ఇన్చార్జి పూదారి సత్యనారాయణ,పూర్వ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సమగ్ర వికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీసరస్వతీ శిశుమందిరాలు..**

తెలుగు రాష్ట్రాల్లో శ్రీసరస్వతి విద్యాపీఠం దాదాపు అందరికీ సుపరిచితమే. పాఠశాల విద్యలో తమదైన శైలిని,తమదైన ఒరవడిని కొనసాగిస్తున్న శిశుమందిర్ పాఠశాలల్లో విద్యా వికాసంలో విభిన్నమైన పాత్రను పోషిస్తున్నాయి. సరస్వతీ విద్యాపీఠం అనే గొడుగు కింద వందల పాఠశాలలు ఒకే రీతిలో విద్యాబోధన చేస్తూ తమదైన ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. భావిభారత పౌరులకు చదువులతల్లి ఒడిలోనే విద్యతో పాటు.. సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీసరస్వతీ శిశుమందిరాలు. కేవలం చదువుకే పరిమితం కాకుండా..ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో విద్యనభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో,ఏ సంస్థలో పనిచేస్తున్నా జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారు. మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు బోధిస్తున్నా..తమ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ..ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో ఈ కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో తమదైన ముద్రను వేస్తున్నాయి. సరస్వతీ విద్యాపీఠం తన వికాసాన్ని ప్రకాశాన్ని సమాజంలో విద్యార్థుల అభ్యున్నతికోసం సాగిస్తున్న విద్యాయజ్ఞాన్ని నెమరేసుకుంటోంది. మారిన కాలానికి అనుగుణంగా సరికొత్త అడుగులు వేస్తోంది. అనుభవాలను, విజయాలను సమీక్షించుకుంటూ. భవిష్యత్తులో అవసరాలను అంచనా వేసుకుంటూ మరింత ఉన్నతంగా దూసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.

## ఆటో ట్రాలీ డ్రైవర్ అదృశ్యం..మిస్సింగ్ కేసు నమోదు



**మందమర్రి,నవంబర్16 (సూర్యరేఖ)** సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల13న రాంగ్ రూట్‌లో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వ్యక్తి మరణానికి కారణమైన నిందితుడు ఆటో ట్రాలీ డ్రైవర్ దేవి చంద్రయ్య (61)అదృశ్యం అయ్యాడని, కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ నెల13న పట్టణ పరిధిలోని బురుదగూడెం మదర్సా సమీపంలో రాంగ్ రూట్ లో వచ్చిన ఆటోట్రాలీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు వొళ్ళపు నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘటనకు కొద్దిదూరంలో ఆటోట్రాలీని వదిలిపెట్టిన డ్రైవర్ చంద్రయ్య ఆ రోజు నుండి కనిపించడం లేదని నిందితుని కుటుంబ సభ్యులు బంధువులు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ అతని ఆచూకీ లభించలేదని,ఈ మేరకు నిందితుని బార్య దేవి భూలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. డ్రైవర్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే 8712656570 నెంబర్‌కు కానీ పట్టణ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లకు అంబటి శ్రీనివాస్ కృతజ్ఞతాభివందనాలు..




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16(సూర్యరేఖ)**కార్వాన్ మార్కండేయ భవనంలో కార్వాన్ పద్మశాలి సంఘాల సమన్వయంతో మార్కండేయ భవన్ ట్రస్ట్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ కడిగే పాండయ్య,స్వర్గీయ సంకురి రామచంద్రయ్య,ల సంస్మరణార్థం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొని ప్రజలకు సేవలనందించిన డాక్టర్ సంకూరి నవనీత సర్జన్ గాంధీ హాస్పిటల్,వారి మిత్రబృందం జనరల్ సర్జరీ,ఆర్థోపెడిక్ ఈఎన్టీ పీడియాట్రిషన్ కార్డియాలజి,డెంటల్,గైనకాలజి,ఆప్తమాలజి డాక్టర్ల మిత్ర బృందంకు పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పద్మశాలి రాజకీయ కన్వీనర్ కార్వాన్ అంబటి శ్రీనివాస్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## అభ్యాస అదుర్స్ కరాటే,కుంగ్ ఫుటోర్నమెంట్‌లో మెరిసిన అభ్యాస విద్యార్థులు






**బెల్లంపల్లి,నవంబర్16 (సూర్యరేఖ)** నస్పూర్ సింగరేణి కళావేదికలో కోల్డ్ బెల్ట్ ప్రాంత ఆర్గనైజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఐదవ ఓపెన్ రాష్ట్ర స్థాయి జాతీయ కరాటే, కుంగ్ ఫుటోర్నమెంట్‌లో అభ్యాస స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచారు. కార్యక్రమానికి కోదండ రాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీల్లో అభ్యాస విద్యార్థులు 20 స్వర్ణ,10 రజత,4 కంచు పతకాలు సాధించారు. విలేకరుల సమావేశంలో స్కూల్ కరెస్పాండెంట్ గుమాస ప్రవీణ్ మాట్లాడుతూ...అభ్యాస విద్యార్థులు చదువుల్లోనే కాక క్రీడల్లోనూ రాణిస్తున్నారని,అన్ని రంగాల్లోనూ వారికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. విజేతలందరికీ యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కరాటే గురువు మల్లెపెల్లి జితేంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై రాజకీయాలు కాదు.. రాజ్యాంగ సవరణ చేయండి

రాజకీయాల నిజరంగు బయటపెట్టిన ఉప్పరీ శేఖర్ సగర..

రాజకీయ పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదు 42 శాతం రిజర్వేషన్ల కోసం సగర జేఏసీ సంచలన హెచ్చరిక..

మాటలు కాదు..రాజ్యాంగ సవరణ చేయండి బీసీ రన్‌టూర్‌లో సగర సూటి సందేశం

బీసీ రిజర్వేషన్ల కోసం ట్యాంక్‌బండ్ ఉప్పొంగింది..సగర జేఏసీ హోరెత్తించిన రన్ ఫర్ సోషల్ జస్టిస్

42 శాతం రిజర్వేషన్ల డిమాండ్‌తో బీసీల పోరాట హంకారం..సగర జేఏసీ శబ్దం దేశానికి వినిపించాలి











**రామాయంపేట,నవంబర్16(సూర్యరేఖ)** తెలంగాణలో బీసీలకు రాజ్యాంగబద్ధమైన 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ఏ రాజకీయ పార్టీకీ చిత్తశుద్ధి లేదని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు,బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరీ శేఖర్ సగర విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన'రన్ ఫర్ సోషల్ జస్టిస్' కార్యక్రమం బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్ద ప్రారంభమై ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఉప్పరీ శేఖర్ సగర మాట్లాడుతూ...బీసీలకు విద్య,ఉద్యోగాలు, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చర్చ ప్రారంభించి బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాల్సిందే.. నిజంగా రాజకీయ పార్టీలకు మంచి సంకల్పం ఉంటే ఇది సాధ్యమే,అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, వి.హనుమంత రావు గణేశాచారి,రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు, సగర బంగారు ఆంజనేయులు సగర సంతోష్ గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర యువజన సంఘం అధ్యక్షులు ఎర్రిశెట్టి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# 9వ10వ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనాల పథకంను సద్వినియోగం చేసుకోండి




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16 (సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల్లో 9వ,10వ తరగతి చదివే విద్యార్థులకు ఉపకార వేతనాల పథకం అమలు జరుగుతోందని అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పథకం అమలు జిల్లా బి.సి.సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...2025-26 సంవత్సరానికి గాను బి.సి.వర్గాలకు చెందిన 9వ,10వ తరగతిలో చదువుతున్న ప్రతిభగల విద్యార్థిని విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలు అనే పథకంను ప్రవేశపెట్టబడినదని,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకంకింద డిసెంబర్ 15వ తేదిలోపు తమ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకై విద్యార్థికి సంబంధించిన ఆధార్ కార్డు కుల,ఆదాయ ధ్రువీకరణ రూ. 1.50 లక్షల లోపు పట్టణ ప్రాంతానికి చెందిన వారికి సంవత్సర ఆదాయం రూ. 2లక్షలలోపు ఉండాలని,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,బ్యాంకు పాస్బుక్ కాపి,స్టడీ సర్టిఫికేట్లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుని హార్డ్ కాపీలకు ధృవీకరణ పత్రాలను జతపరిచి లకిడికపూల్ ల్లోని జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఉపసంచాలకులు బి.సి.సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో నేరుగా అందించవచ్చని,అర్హత,మెరిట్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ. 4వేల రూపాయలు మంజూరు చేయబడుతుందని ప్రకటనలో ఆయన తెలిపారు.

# సేవ దృక్పధంతో ఉచిత ఆరోగ్య శిభిరం అభినందనీయం







దేవర వంశీ

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్16(సూర్యరేఖ)** సేవ దృక్పధంతో మార్కండేయ భవన్ ట్రస్ట్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ కడిగే పాండయ్య,స్వర్గీయ సంకురి రామచంద్రయ్య,లు సంస్మరణార్థం కార్వాన్ మార్కండేయ భవనంలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించడం అభినందనీయమని నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దేవర వంశీ తెలిపారు. మార్కెండయ్య భవన్లో సంకూరి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దేవర వంశీ పాల్గొని కడిగే పాండయ్య,సంకురి రామచంద్రయ్య,ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిర్వాహకులు దేవర వంశీని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో డాక్టర్ సంకూరి నవనీత సర్జన్ గాంధీ హాస్పిటల్,వారి మిత్రబృందంతో కలసి ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జరీ,ఆర్థోపెడిక్,ఈఎన్టీ పీడియాట్రిషన్ కార్డియాలజి డెంటల్ గైనకాలజి ఆప్తమాలజిలకు ఉచిత ఆరోగ్య శిబిరంలో పరిక్షలు నిర్వహించి అవసరమున్న వారికి దేవర వంశీ చేతుల మీదుగా రోగులకు ఉచిత మందులను అందించారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అద్భుత అవకాశం..





**కొల్చారం,నవంబర్16(సూర్యరేఖ)** కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్,ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం పదవతరగతిలో 38 మంది,ఇంటర్మీడియట్లో45 మంది తరగతికి హాజరయ్యారు. వారికి ఉపాధ్యాయులు ఆర్.శ్రీధర్ రెడ్డి,ఓంప్రకాష్ పుస్తకాలను పంపిణీ చేశారు. చదువు మధ్యలో ఆపివేసిన వారికి ఓపెన్ టెన్త్,ఇంటర్ మంచి అవకాశం అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కార్తీక వనసమారాధనలో మాజీ ఎమ్మెల్యే, డా.బానోత్ చంద్రావతి





**ఖమ్మం జిల్లా,నవంబర్16(సూర్యరేఖ)** ఆదివారం ఖమ్మంలో కమ్మవారు నిర్వహించిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమానికి హాజరయ్యారు. చెరుకూరి వారి మామిడితోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ...కార్తీక వన సమారాధనలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను కుటుంబ బంధాల అనుబంధాన్ని అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. మనము ప్రకృతిని పూజిస్తే ప్రకృతి అష్టైశ్వర్యాలు ఇస్తుందని పశు పక్షాదులు మానవాళి జీవితానికి,సృష్టికి మూలం అని తెలియజేశారు

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**దామరగిద్ద,నవంబర్16(సూర్యరేఖ)**మాలల సమస్యల పరిష్కారానికి ఎంతదూరమైనా వెళ్తామని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గ్యాంగ్ హన్మంతు అన్నారు. కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ లోని సోమాజిగూడలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గ్యాంగ్ హన్మంతు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాలల సమస్యలను మంత్రికి ఆయన సావదానంగా వివరించారు. సమస్యలను తెలుసుకున్న మంత్రి పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచారంలో ఆర్ఎస్ఎస్ పదసంచలన్



**ఉప్పల్,నవంబర్16(సూర్యరేఖ)** ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాచారం నగర్ ఆధ్వర్యంలో పథసంచలన్ నాచారం రాఘవేంద్రనగర్ అన్నపూర్ణకాలనీ రవీంద్ర నగర్,శాంతి గార్డెన్స్ ఇందిరానగర్,లలో నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సంపత కార్యక్రమంలో ముఖ్యవక్తలు బ్రహ్మయ్యచౌదరి, సంఘ్ ను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయం సేవక్ పోతగాని గోపాల్ గౌడ్ మరియు నాచారం డివిజన్ పరిధిలోని ఇతర స్వయం సేవక్ లు పాల్గొన్నారు.

## సంక్షేమానికి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారు. షబ్బీర్ అలీ..



**కామారెడ్డి,నవంబర్16 (సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజా సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని కట్టబెట్టారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి స్థానం లేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేటీఆర్ అబద్ధపు మాటలు మానుకోవాలని హితోపలికారు. ఇదే ఉత్సవంతో రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన మరోమారు గుర్తు చేశారు.

## బెల్లంపల్లి గురుకుల విద్యార్థుల ఆందోళన..



**బెల్లంపల్లి,నవంబర్16 (సూర్యరేఖ)** సిర్పూర్ గురు కుల పాఠశాల హాస్టల్ భవనాలు పక్కాగా నిర్మించి తమను తిరిగి అక్కడికి పంపించాలని డిమాండ్ చేస్తూ సిర్పూర్ గురుకుల విద్యార్థులు ఆదివారం బెల్లంపల్లి సీఓఈ ఎదుట బైఠాయిస్తూ ఆందోళన చేశారు. తాము చదువుతున్న సిర్పూర్ భవనం శిథిలావస్థలో ఉండడంతో తాత్కాలికంగా బెల్లంపల్లి సిఓఈకి పంపించారని అయితే ఐదు నెలలు గడిచినా తిరిగి తమ పాఠశాలకు పంపకపోవడంతో ఇక్కడ ఉండలేమంటూ విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి సురక్షితమైన పాఠశాల, హాస్టల్ నిర్మాణం చేపట్టి తమను వెంటనే సిర్పూర్ గురుకులానికి పంపించాలని విద్యార్థులు కోరారు.

## ఎమ్మెల్యేపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఘాటైన ఖండన బండి ప్రభాకర్



**బెల్లంపల్లి,నవంబర్16 (సూర్యరేఖ)** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిపై బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బండి ప్రభాకర్ యాదవ్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ...బెల్లంపల్లిలో జరుగుతున్న అభివృద్ధి,ప్రజలకు చేరుతున్న ప్రభుత్వ పథకాల్ని ప్రతిపక్షాలు ఓర్చుకోలేక బురదజల్లి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అభివృద్ధికి అడ్డుపడేవారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారు"అని ఘాటుగా విమర్శించారు. పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లారపు చినరాజం (ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్),కంకటి శ్రీనివాస్(మాజీ పట్టణ అధ్యక్షుడు) కటకం సతీష్(మాజీ కౌన్సిలర్), భూపల్లి రాజేశ్వర్ (మాజీ పట్టణ అధ్యక్షుడు),దావ రమేష్ బాబు (సీనియర్ నేత),చిప్ప మనోహర్,బండి రాము(మాజీ జిల్లా అధ్యక్షుడు)తో పాటు యూత్ కాంగ్రెస్ ఎస్సీ,బీసీ మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొలుసు కట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్16 (సూర్యరేఖ)**ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనత లను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.మోసపూరిత వాగ్దానాలు ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి,మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని ఎస్పీ సూచించారు.ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థిక పరమైన మోసాలు జరుగుతున్నాయని,ప్రజలు గుర్తించాలని కోరారు.ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు,పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశచూపుతారు.ఇలాంటి వారి మాయమాటలు నమ్మిఅత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుందని అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీ లెవెల్ మార్కెటింగ్ పైదృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్,టెలిగ్రామ్,ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపు తారు,భారీ లాభాలు తోపాటు లగ్జరీకార్లు,ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనచెప్తే అది మోసమని గ్రహించాలి లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు అత్యాశకు పోతే మోస పోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్‌లో ఎవరు చేరొద్దు,ఆయా సంస్థల నిర్వాహకులు,కంపెనీలు పెట్టే సభలు సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చేఅబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.




# విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**రాజేంద్రనగర్,నవంబర్16(సూర్యరేఖ)**



విద్యుత్తు షార్ట్ షార్ట్‌సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన సంఘటన శివరాంపల్లిలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇంటిలోని గృహప్రకారణాలు దుస్తులతో సహా ఫర్నిచర్ కాలి బూడిదయింది.ఈ ప్రమాదంలో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ ఇన్వైటర్,బీరువా,డబుల్ కాట్ మంచం వస్త్రాలు వంట సామాగ్రి నగదు అగ్నికి ఆహుతయ్యాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇళ్లు మొత్తం మంటలు చెలరేగి క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైందని బాధిత కుటుంబీకులు తెలిపారు.స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ స్టేషన్ ఎస్ఐ చంద్రనాయక్ ఘటన వివరాలు తెలిపారు. శివరాంపల్లిలో శివకుమార్ గాయత్రి మోడల్ స్కూల్ పక్కన టిఫిన్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. ముందు టిఫిన్ సెంటర్ దాని వెనుక చిన్న రూమ్‌లో ఇన్వైటర్ తో పాటు గృహపకరణలు ఉన్నాయి.ఇన్వైటర్ ఓవర్ హీట్ కారణంగా విద్యుత్ షాక్ ఏర్పడి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ప్రమాదం జరగడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. దాదాపు లక్షన్నర వరకు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు కాలేదని అత్తాపూర్ సీఐ నాగేశ్వర్ రావు తెలిపారు.

# బీసీ జాగృతి సేన జేఏసీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ ధర్మదీక్ష

**స్థానిక ఎన్నికలలో,విద్య,ఉద్యోగాలలో42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి..**

**దీక్ష ప్రారంభంలో మహా ప్రజాకవి కీర్తిశేషులు అందెశ్రీకి మౌనం..**





**నారాయణపేటజిల్లాప్రతినిధి,నవంబర్16 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గరా ఆర్.కృష్ణయ్య,బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుపల్లి కృష్ణ యాదవ్ ఆదేశాల మేరకు బీసీ జాగృతిసేన బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సామాజిక న్యాయ ధర్మదీక్ష కార్యక్రమంలో ముందుగ కీర్తిశేషులు ప్రజాకవి అందెశ్రీకి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం ముఖ్యఅతిథిగా బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...స్థానిక సంస్థలఎన్నికలలో విద్య ఉద్యోగాలలో చట్టబద్ధత తో కూడిన 42శాతం రిజర్వేషన్ ఇచ్చకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే,బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, మాట్లాడుతూ...బీసీల ఉద్యమం తెలంగాణ ఉద్యమంల సాగాలని అప్పుడే బీసీ 42శాతం రిజర్వేషన్ అమలవుతుందని అన్నారు.టీడీపీ పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ తెలంగాణ ఉద్యమకారుడు మడివల్ల కృష్ణయ్య సిపిఎం డి. విజన్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కాశీనాథు,పౌరహక్కుల సంఘం న్యాయవాది కాళేశ్వరం సిఐటియు కార్యదర్శి బలరాం టిడిపినాయకులు సోబిమదర్ హుస్సేన్ నజీర్,బీసీజాగృతి సేన నారాయణపేట నియోజవర్గం అధ్యక్షులు గణేష్,మద్దూరు మండల అధ్యక్షులు వెంకటప్ప బీసీ విద్యార్థి సంఘాలు బీసీసంఘాలనాయకులు కురువ మనోజ్ పవన్ రాములు వినోద్ శ్రీనివాస్ వెంకటేష్ అనిల్ నర్సింలు దీక్ష విరమణ దామోదర్,రఫీతో దీక్ష ముగించారు.

## రాత్రివేళ అక్రమంగా ఇసుక దందా..

**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్16 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ గ్రామంలో విచ్చల విడిగా ట్రాక్టర్ లో ఇసుకతో వెళుతున్న అధికారులు పట్టించుకోవడంలేదు.ఎటు వంటి అనుమతులు లేకుండా రాత్రి 8గంటల ప్రాంతంలో మరికల్ గ్రామంలో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.ఈ విషయం అధికారులకు తెలిసి జరుగుతుందా,!లేక తెలియక జరుగుతుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## జయదర్శినిలో కార్తీకమాస వనభోజనాలు..

**ఆకట్టుకున్న చిన్నారుల,పెద్దల ఆటపాటలు**





**మేడ్చల్,నవంబర్16(సూర్యరేఖ)** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ రోడ్ నెంబర్ 7లో గల కాలనీవాసులు సాంప్రదాయ పద్ధతిలో జయదర్శనిలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ వనభోజనాలలో కుటుంబ సభ్యులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు.పచ్చదనం నిండిన జయదర్శినిలో సాంప్రదాయ వంటకాలతో వనభోజనాలు చేశారు. ఆటపాటలతో మరింత ఉత్సాహభరితంగా సాగింది.చిన్నారులు,పెద్దలు కలిసి ఆటపాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం కార్తీకమాసం శివుడు విష్ణువులకు అత్యంత ప్రీతికరమైన నెల అని ఈ మాసంలో దీపాలు వెలిగించడం తులసి పూజ చేయడం ఉపవాసాలు ఉండటం ఎంతో ప్రత్యేకమన్నారు.ప్రకృతిలో భోజనం చేయడం ద్వారా దేవుని సృష్టిని స్మరించడం వనభోజనాల ప్రధాన ఉద్దేశం అని వివరించారు. వనం అంటే ప్రకృతి,భోజనం అంటే ఆహారం ప్రకృతిలో చెట్లనిడలో భోజనం చేయడం ద్వారా మనిషి ప్రకృతి బంధం బలపడుతుందని ఈ ఆచారంలో సమాజంలో ఐక్యత సత్సంగ భవనాలను పెంపొందిస్తుందని పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నవనీత,అనురాధ,సంధ్య,గాయత్రి, అనిత, శ్రావణి,భవానిలతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓలకు వాహనాలు అత్యవసరం.. అధ్యక్షురాలు జొన్నల పద్మావతి

**సమావేశంలో పలు సమస్యలపై తీర్మానాలు చేసిన సంఘం**



**మేడ్చల్,నవంబర్16(సూర్యరేఖ)** గ్రామీణాభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే కీలక బాధ్యత ఉన్న ఎంపీడీఓలు వాహనాల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జొన్నల పద్మావతి వెల్లడించారు. ఆదివారం టీజీఓ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా అధ్యక్షులు,కార్యవర్గ ప్రతినిధులు ఈ సమావేశంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా జొన్నల పద్మావతి మాట్లాడుతూ…"ఎంపీడీఓలు ప్రభుత్వ పథకాల అమలులో కీలక స్థానంలో ఉంటారు.కానీ వాహన సదుపాయం లేకపోవడంతో మండలాల్లో పర్యవేక్షణ పనులు ప్రభావితమవుతున్నాయి.వెంటనే ఎంపీడీఓలకు వాహనాలు మంజూరు చేయాలి. పెండింగ్‌లో ఉన్న వాహన బిల్లులన్నీ కూడా విడుదల చేయాలి"అని ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రమోషన్ల మంజూరు తప్పనిసరి..**

ప్రమోషన్‌కు అర్హత పొందిన ఎంపీడీఓలకు డీపీసి ద్వారా డిప్యూటీ డీఎంఓలుగా పదోన్నతులు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతుండటం సబబుకాదని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ ప్రక్రియను ప్రభుత్వం తక్షణం పూర్తి చేయాలని సంఘం తీర్మానించింది.

**సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలకు సమయ విరామం ఇవ్వాలి..**

సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎన్నికలు ఒకేసారి నోటిపై కావడం నిర్వహణ పరంగా కష్టాలను సృష్టిస్తున్నదని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. కనీసం రెండు ఎన్నికల మధ్య15 రోజుల విరామం ఉండాలని,ఒక ఎన్నిక పూర్తయ్యాక మరొక ఎన్నిక నిర్వహించాలని తీర్మానించారు.

**మండల పరిషత్‌లకు నిధుల విడుదల అత్యవసరం..**

మండల పరిషత్‌ల పనితీరు కోసం అవసరమైన గ్రాంటులు, సీనియరేజ్ చార్జీలు,స్టాంప్ డ్యూటీ వంటి నిధులు విడుదల కాకపోవడంతో పనులు మందగిస్తున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నిధులను ప్రభుత్వం అత్యవసరంగా విడుదల చేయాలని సమావేశం కోరింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్, అసోసియేట్ అధ్యక్షులు గంగుల సంతోష్ కుమార్, రాష్ట్ర నాయకులు చిరంజీవి శ్రీనివాస్ కె.రామకృష్ణ, నియాదగిరి రాజేశ్వర్,శ్రీశివన్ రెడ్డి,ఆర్.రామకృష్ణ, కథలప్ప విజయ్,వేణుగోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## బురదగూడెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. సింగరేణి ఉద్యోగి మృతి





**మందమర్రి,నవంబర్16 (సూర్యరేఖ)** పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని అందుగుల పేట వైన్స్ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... పట్టణంలోని మూడవ జోన్ కార్మెల్ పాఠశాల సమీపంలో నివాసముంటూ కేకే 5గనిలోయాక్టింగ్ మ్యాన్ వే క్లర్క్ గా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న తోట సతీష్ కుమార్ (59)తోటి ఉద్యోగులతో కలిసి సన్నిహితుల వివాహ వేడుకల్లో పాల్గొని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పని నిమిత్తం రోడ్డు దాటుతుండగా, బెల్లంపల్లి నుండి మంచిర్యాల వైపు వేగంగా వెళుతున్న కారు అతన్ని బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో సతీష్ అక్కడిక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని అల్లుడు సాయిచరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

**రోడ్డు దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,సిఐ శశిధర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రయాణికులు జాతీయ రహదారులపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,పాదచారులు రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## పార్లమెంట్లో బీసీ బిల్ పై కేంద్ర ప్రభుత్వం చర్చ పెట్టాలి..

**బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రన్ ఫర్ బిసి సోషల్ జస్టీస్..**





**మందమర్రి,నవంబర్16 (సూర్యరేఖ)** బీసీ వర్గాల అభివృద్ధి,సంక్షేమం సామాజిక న్యాయం జరగాలంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రన్ పర్ బిసి సోషల్ జస్టీస్ చేపట్టారు.తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రన్ ఫర్ బిసి సోషల్ జస్టీస్ నిర్వహించారు.స్థానిక సింగరేణి పాఠశాల ముందర గల అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంఘం సభ్యులు పూలమాలలు వేసిన అనంతరం ప్రారంభమైన పరుగు మార్కెట్ ప్రధాన వీధుల గుండా కొనసాగింది.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతూ...బీసీలకు విద్యా,ఉద్యోగ రాజకీయ రంగాల్లో42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జనాభా దామాషా ప్రకారం రావలసిన హక్కులకై న్యాయపోరాటం,రాజకీయ పోరాటం చేయకుంటే రేపటి తరాలకు మనం అన్యాయం చేసిన వాళ్ళం అవుతామని,బీసీ ఉద్యమాన్ని అణగదొక్కలనీ మన స్వరాన్ని అణిచివేయడానికి బీసీ వ్యతిరేకులు కొందరు కుట్రలు కుతంత్రాలు పన్నుతుంటే మౌనంగా వహించకుండా ఎదురు తిరగవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.బీసీ బిల్ పై పార్లమెంట్లో చర్చ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరణ చేసి 9వ, షెడ్యూల్లో చేర్చాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సోదరులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తూ బీసీలకు సామాజిక న్యాయం జరిగే వరకు పోరాటంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్,మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్ ఏదులపురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జమాల్పూర్ నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ పోలు సంపత్, మ్యాడగోని శంకర్ పోలు కుమార్,రాజలింగు, చింతల రమేష్ సిహెచ్ మహేందర్,మేడి రాజు సముద్రాల శ్రీనివాస్,ఒడ్నాల ప్రభాకర్ ప్రసాద్,పట్టణ రజక సంఘం అధ్యక్షుడు రామ్ చందర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మోహన్ తదితరులు,బీసీ కుల బాంధవులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం






**కామారెడ్డి,నవంబర్16(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పట్టణ ఎస్ హెచ్ఓ నరహరి,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి, లు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేని వారిని సన్మానించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని తెలియజేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులు నేటి సమాజంలో కీలకపాత్రను పోషిస్తున్నాయని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాత్రికేయులు నక్క మల్లేశం (సూర్యరేఖ)గరిదాస్ శేఖర్,నక్క మహేష్ నక్క సిద్ధి రాములు,విజయ్ ఆనంద్ ఆశన్న, దశగౌడ్ రాజేష్(రాజా ముద్ర) శ్రీనివాస్,(దిశా రాజు) శ్రీనివాసరెడ్డి తోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్లుగౌడ్ రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణహరి కోశాధికారి పర్ష వెంకటరమణ, వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ రావ్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ప్రోగ్రాం ప్రోగ్రాం చైర్మన్ పోల బోయిన సత్యం రొటేరియన్స్ రాజ నరసింహం నాగభూషణం నవీన్, విజయ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# భారతీయ కుటుంబానికి మూలశక్తి స్త్రీయే

**భారతీయం సత్యవాణి..**





**రామాయంపేట,నవంబర్16(సూర్యరేఖ)**భారతీయ కుటుంబానికి మూలశక్తి స్త్రీయే అని సామాజిక ఆధ్యాత్మిక వేత్త భారతీయం సత్యవాణి అన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ కేవలం మన భారత దేశంలోనే,దానిని విచ్ఛిన్నం చేయడానికి పాశ్చాత్య శక్తులు అనేక రకాలుగా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక అశోక్ సింఘాల్ శిశు మందిర్ లో "సప్తశక్తి సంఘం " జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా భారతీయం సత్యవాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కుటుంబ బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వహించే శక్తి మహిళకే ఉంటుందని, భావిభారత పౌరులుగా దేశ భక్తులుగా,ఆదర్శ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడంలో మహిళ పాత్రే అత్యంత కీలకమని అన్నారు.అలాగే పిల్లలకు దేశభక్తుల విజయ గాధలు ఆధ్యాత్మిక కథలను నిత్యం చెబుతూ ఉండాలన్నారు. కుటుంబంలోని స్త్రీ కూడా వీర నారీమణుల గొప్పగొప్ప మహిళల కథలను నిత్యం వింటూ ఉండాలని సూచించారు. దీని ద్వారా దేశ రుణం తీర్చుకున్నవారు అవుతారన్నారు. ఇంతటి శక్తిమంతమైన మహిళను ఇప్పటి సినిమా వ్యవస్థ తప్పుగా చిత్రీకరిస్తోందని ఈ సినిమాలు కూడా భారతీయ కుటుంబ వ్యవస్థను ఛిద్రం చేస్తోందని దీని ద్వారా పిల్లల ఎదుగుదల ఆగిపోతోందని అన్నారు.అలాగే ప్రస్తుతం లవ్ జిహాద్ హిందూ కుటుంబానికి ఓ సవాల్ గా పరిణమించిందని దానిని ఆపేశక్తి ఒక్క కుటుంబ వ్యవస్థకే వుందని నొక్కిచెప్పారు.పిల్లల ఎదుగుదలకు చదువుతో పాటు సంస్కారం కూడా తోడవ్వాలని,ఈ సంస్కారం అందించడానికి శ్రీసరస్వతీ శిశు మందిరాలు నిత్యం పనిచేస్తూనే వున్నాయని,శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులు అందుతున్నారని వాటిని నడిపించే బాధ్యత సమాజంపై వుందన్నారు. మాతృత్వం అనేది లేకుంటే సమాజం అధోగతి పాలవుతుందని దానిని కాపాడాల్సిన బాధ్యత మహిళదేనని సత్యవాణి అన్నారు.ఇక.. మరో వక్త,సప్త శక్తి సంగం ప్రభారీ శారదా దయానిధి మాట్లాడుతూ... వేదకాలం నుంచి కూడా స్త్రీశక్తిరూపిణిగానే ఉందని మహిళలు ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలుంటారని పేర్కొన్నారు. స్త్రీ బాధ్యత మరెవ్వరు కూడా నిర్వహించలేరని,ఆ స్థానాన్ని కూడా ఎవ్వరూ భర్తీ చేయలేరని కూడా అన్నారు. సంపదలు,సమృద్ధికి, పురుషుని సద్గుణాలకు కూడా స్త్రీయే ఆధారమన్నారు. అర్ధనారీశ్వరతత్వం మన భూమిలోనే ఉందన్నారు. ఇక..శ్రీసరస్వతీ విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి అనఘా వేంకటలక్ష్మి మాట్లాడుతూ. మహిళల్లో దాగివున్న శౌర్య,వీర గుణాలను తిరిగి గుర్తు చేయడానికే శ్రీసరస్వతీ విద్యాపీఠం సప్తశక్తి సంగం నిర్వహిస్తున్నామని వివరించారు. కుటుంబానికి కేంద్ర బిందువు తల్లే అని, తల్లిని పిల్లలు కచ్చితంగా అనుకరిస్తూనే వుంటారని, అందుకే కుటుంబానికి తల్లే మూలమని వివరించారు. పిల్లలకు సద్గుణాలు తల్లి నుంచే ఎక్కువగా వెళ్తాయని,లోక కల్యాణం పర్యావరణం, నీతిమంతమైన సమాజానికి ఆధారం స్త్రీయే అని వేంకటలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు,పాఠశాల ఆచార్యులు పాఠశాల ప్రబంధ కారిణి పాల్గొన్నారు.


# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ బీసీ జస్టిస్





**పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి బీసీలకు న్యాయం చెయ్యాలి..**

**మంచిర్యాల,నవంబర్16(సూర్యరేఖ)** బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ బీసీ జస్టిస్ పోరాటాన్ని చేపట్టారు.బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హాస్టల్ మైదానం నుండి రన్ ఫర్ బీసీ జెస్టిస్,ను చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కో-ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్,జాతీయబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్,లు మాట్లాడుతూ...సుప్రీంకోర్టు నిబంధనలకు అనుకూలంగా బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకురావడం జరిగిందని,బీసీల రిజర్వేషన్లను సహించని కొంతమంది అగ్రకులాల నాయకులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకోవడం మూలంగా స్థానిక సంస్థలలో బీసీలకు రావాల్సిన 42శాతం రిజర్వేషన్ రాకుండా పోవడం వల్ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్టంలో ఆందోళన కార్యక్రమం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలని,బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి మద్దతుగా పార్లమెంటులో చట్ట సవరణ చేసి,9వ షెడ్యూల్లో పెట్టి బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను అందించాలని, లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బీసీ ప్రజలు పార్లమెంట్ ముట్టడికి ప్రజలు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ రఘునందన్,ముఖేష్ గౌడ్,కర్రే లచ్చన్న,కొండిళ్ల శ్రీనివాస్,కట్కోజుల రమణ,వైద్య భాస్కర్,దుర్గం రాజేశంగౌడ్,వేముల మల్లేష్,గుండు రాజన్న, యోగనందరావు,ఎండీ కలిమ్,బీసీ విద్యార్థి సంఘం నాయకులు పురెళ్ల నితీష్,బీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శివ రీ రిలీజ్.. రెండు రోజుల్లోనే ఆల్‌టైమ్ వసూళ్లు!

నాగార్జున– ఆర్జీవీ కాంబోలో వచ్చిన కల్ట్ మూవీ శివ. తెలుగు సినీ ఇండస్ట్రీ గతిని మార్చేసిన ఈ చిత్రమిది. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీతోనే రాం గోపాల్ వర్మ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ కల్ట్ మూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. ఈ మూవీని తాజాగా 4కె వర్షన్‌లో రీ రిలీజ్ చేశారు మేకర్స్. ఈనెల 14న వచ్చిన ఈ చిత్రం కోసం నాగ్ ఫ్యాన్స్ ఒక్కసారిగా థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో తొలిరోజే ఈ చిత్రం ఏకంగా రూ.2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. సరికొత్త 4కె వర్షన్‌లో రిలీజైన ఈ మూవీ రెండు రోజుల్లోనే రూ.3.95 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. అప్పట్లోనే రూ.4 కోట్లు రాబట్టిన శివ.. రీ రిలీజ్‌లోనూ సత్తా చాటడం చూస్తుంటే ఈ సినిమా క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.



# నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్.. 3డీ ఫార్మాట్‌లో 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మరోసారి థియేటర్స్‌లో 'ఆవారా'




ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల సినిమాలతోపాటు చిన్న హీరోల మూవీస్ కూడా థియేటర్లలో రీరిలీజ్ అవుతూ ఎంతో పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని చిత్రాలు రిలీజ్ సమయంలో కంటే రీరిలీజ్‌లో మరింత ఎక్కువ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ చిత్రానికి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో విడుదలైన 'ఆవారా' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, యూత్‌ను కట్టిపడేసిన సాంగ్స్‌తో ఇప్పటికీ గుర్తుండిపోతోంది. ఈ పాటలు ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా రికార్డులు సృష్టించిన 'ఆవారా' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా... నవంబర్ 22న తిరిగి థియేటర్లలో! మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ విడుదల చేసిన పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# నాకు పర్సనల్ ఫోన్ నంబర్ లేదు

తెలంగాణలోని వనపర్తి సంస్థానికి చెందిన అదితీ రావు హైదరీ ప్రస్తుతం హీరోయిన్‌గా తెలుగు, తమిళ, హిందీ సినిమాలు చేస్తోంది. హీరో సిద్ధార్థ్‌ని పెళ్లి చేసుకుని ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. అయితే ఈమె పేరు చెప్పి ఓ వ్యక్తి.. పలువురు ఫొటోగ్రాఫర్స్‌ని మోసం చేస్తున్నాడు. ఇది అదితీ దృష్టికి వచ్చేసరికి స్వయంగా దీని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి హెచ్చరించింది. 'వాట్సాప్‌లో నా పేరుతో ఎవరో ఓ వ్యక్తి.. ఫొటోషూట్స్ కోసం పలువురు ఫొటోగ్రాఫర్స్‌కి మెసేజులు చేస్తున్నాడు. కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. అయితే అది నేను కాదు. ఇలా నేను మెసేజ్ చేయను. చెప్పాలంటే నాకు వ్యక్తిగత ఫోన్ నంబర్ ఏం లేదు. నా టీమ్ ద్వారా నేను సంప్రదిస్తాను. కాబట్టి ఆ నంబర్ నుంచి మెసేజులు ఏమైనా వస్తే స్పందించొద్దు' అని అదితీ రావ్ హైదరీ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. సదరు మోసగాడి నంబర్ కూడా వెల్లడించింది. 2006 నుంచి అదితీ సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషల్లో నటించింది. టాలీవుడ్‌లో 'సమ్మోహనం' ఈమెకు తొలి మూవీ. తర్వాత అంతరిక్షం, వీ, మహాసముద్రం చిత్రాల్లో నటించింది. 'సమ్మోహనం'తో హిట్ కొట్టినప్పటికీ మిగిలనవన్నీ ఫెయిల్ అయ్యాయి. 'మహాసముద్రం'లో నటిస్తున్న టైంలో హీరో సిద్ధార్థ్‌తో అదితీ ప్రేమలో పడింది. తర్వాత మూడేళ్ల పాటు ప్రేమించుకుని 2024లో వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు.




# కొరగజ్జ మరో కాంతార కానుందా..? ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉడయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,